సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం 01 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 214
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## పీఎం కిసాన్ సంపద యోజనకు రూ.6520 కోట్లు

కేంద్ర కేబినెట్ భేటీలో ఆరు కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ,జూలై31(సాక్ష్యం): ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఆరు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నాలుగు రైల్వే ప్రాజెక్ట్‌లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రధాని మోదీ అన్ని చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

మిగతా 2 లో..




## రోహింగ్యాలు చొరబాటుదారులా.. శరణార్థులా?

కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ,జూలై31(సాక్ష్యం): రోహింగ్యాల విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆసక్తికర ప్రశ్నలు అడిగింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. రోహింగ్యాలను

మిగతా 2 లో..



# స్పీకరే నిర్ణయం తీసుకోవాలి

### పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

### 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే

### ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు**

**తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దీనిపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్' అన్న సూత్రం వర్తించకూడదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.**

న్యూఢిల్లీ,జూలై31(సాక్ష్యం): తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని

మిగతా 2 లో..

## నిపుణులతో చర్చించి నిర్ణయం


**సుప్రీం తీర్పుపై స్పీకర్ గడ్డం ప్రసాద్**

హైదరాబాద్,జూలై31(సాక్ష్యం): ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై

మిగతా 2 లో..

# భారత్, రష్యాలవి డెడ్ ఎకానమీలు

- రష్యాతో వ్యాపారం వల్లే టారిఫ్‌లు
- రష్యాతో ఎలాంటి వ్యాపారాలు చేయట్లేదు
- మీరు ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చుకుంటున్నారు
- భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా సంబంధం లేదు
- భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ట్రంప్ స్పందన
- పాక్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రేడ్ డీల్



న్యూఢిల్లీ,జూలై31(సాక్ష్యం): భారత్‌తో రష్యా ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు అభ్యంతరం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఆ దేశాలు వారి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చుకుంటున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ఆయన మరోసారి స్పందించారు. భారత్ అత్యధిక సుంకాలు విధిస్తోందని, అందుకే న్యూఢిల్లీతో తాము చాలా తక్కువగా వ్యాపారం చేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రష్యా, అమెరికా కలిసి ఎలాంటి వ్యాపారాలు చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు. భారత్ దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురును కొనుగోలు చేయడమే ఇందుకు కారణమని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్‌పై ఆయన తీవ్రంగా మండిపడ్డారు.

మిగతా 2 లో..

## తీర్పును స్వాగతించిన కేటీఆర్

- 3 నెలల్లో ఉప ఎన్నికలు తప్పవని వ్యాఖ్య
- మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?
- సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ ప్రశ్న
- స్వాగతించిన తెలంగాణ బిజెపి

హైదరాబాద్,జూలై31(సాక్ష్యం): 'సత్యమేవ జయతే' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన ఈమేరకు స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి దన్యవాదాలు తెలిపారు. రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో

మిగతా 2 లో..



# స్థానిక ఎన్నికల్లో మద్దతివ్వండి

- పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ
- బీసీలకు 42% రిజర్వేషన్లు సాధిస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్



హైదరాబాద్,జూలై31(సాక్ష్యం): బీసీలకు 42% రిజర్వేషన్లు సాధిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో పార్టీ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఇచ్చిన హామీని నెరవేర్చి తీరుతామని స్పష్టం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 'కాంగ్రెస్ జనహిత పాదయాత్ర' కార్యక్రమానికి గురువారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని రంగాపూర్‌లో ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి

మిగతా 3 లో..

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

**ట్రంప్ వాణిజ్య సుంకాలపై పీయూష్ గోయల్ లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి**

న్యూఢిల్లీ,జూలై31(సాక్ష్యం): దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు- వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్

మిగతా 3 లో..



## ఆత్మీయ వీడ్కోలు

హైదరాబాద్,జూలై31(సాక్ష్యం): హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ,

మిగతా 3 లో..

# సీల్డ్ కవర్‌లో భవితవ్యం!?



- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ
- 15 నెలల పాటు విచారించిన కమిషన్
- కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరులు విచారణ
- 115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్



హైదరాబాద్,జూలై31(సాక్ష్యం): కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది.

మిగతా 3 లో..

## సరోగసి పేరుతో సృష్టిలో మోసాలు

**రిమాండ్ రిపోర్టులో వెల్లడించిన పోలీసులు**

హైదరాబాద్,జూలై31(సాక్ష్యం): సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో దారుణాలు సాగించిన డాక్టర్ నమ్రత కేసులో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఐవిఎఫ్ కోసం వచ్చిన వారిని సరోగసీ వైపు దారిమళ్లించి లక్షలు దండుకున్నట్లు గుర్తించారు. నమ్రతను 5 రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు.

మిగతా 2 లో..



# సంపాదకీయం

## ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్ధమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు- కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్‌ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు- పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుం టున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు- వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

## సరోగసి పేరుతో సృష్టిలో మోసాలు

మొదటిపేజీ తరువాయి..

సరోగసీ చేయకపోయినా చేసినట్లు నమ్మించి పలువురు దంపతులను మోసం చేశారని.. ఈ విషయాన్ని డాక్టర్ నమ్రత అంగీకరించారని పేర్కొన్నారు. రాజస్థాన్ దంపతులనూ సరోగసీ విషయంలోనూ నమ్రత మోసం చేశారు. వాళ్లు డీఎన్‌ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో.. విషయం బయట పడుతుందని తప్పించుకున్నారు. కొన్ని రోజుల సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని వారికి చెప్పారు. వినకపోవడంతో తన కుమారుడితో రాజస్థాన్ దంపతుల్ని బెదిరించారు. సరోగసీ పేరుతో 'సృష్టి'సెంటర్ చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే వారిని సరోగసీ వైపు మళ్లించి డబ్బులు దోచుకున్నారు.

# స్పీకరే నిర్ణయం తీసుకోవాలి



మొదటిపేజీ తరువాయి..

అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది. అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది.ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్‌ఎస్ నేతలు స్వాగతించాలి. నివేదిక సమర్పణతో, ప్రభుత్వం దాని సిఫార్సులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. నివేదికలో నిర్మాణ లోపాలు, బాధ్యులపై సిఫార్సులు ,సాంకేతిక సమస్యల పరిష్కార మార్గాలు ఉండవచ్చని భావిస్తున్నారు . కాళేశ్వరం అంశం తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారింది. ఈ విషయంలో మాజీ సీఎం కేసీఆర్ మీద నేరుగా ఆరోపణలను కాంగ్రెస్ నేతలు చేస్తున్నారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని మొత్తాన్ని కక్కిస్తామని.. ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు. ఇప్పుడు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. మొదట కేబినెట్లో ఆమోదించి.. ఆ తర్వాత .. కేసులు నమోదు చేయడం , దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ ప్రారంభించే అవకాశాలుఉన్నాయని అంచనా వేస్తున్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణతో అందులో ఏ విషయాలు ఉంటాయన్న దానిపై రాజకీయవర్గాల్లో ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. రాజకీయంగా సున్నితమైనది కావడంతో.. అంతటా ఆసక్తి వ్యక్తమవుతోంది.

## తీర్పును స్వాగతించిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

మాతో నిలిచిన భారత రాష్ట్ర సమితి లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు. తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి స్వాగతించింది. ఈ తీర్పను తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు- చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీ-లు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటు-ందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.

# భారత్, రష్యాలవి డెడ్ ఎకానమీలు



మొదటిపేజీ తరువాయి..

తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతోందని దిమిత్రి అంటున్నారని, బహుశా తనే ఇంకా అధ్యక్షుడిగా ఉన్నానని భావిస్తున్నాడేమోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. అలాగే భారత్, రష్యా ఆర్థిక వ్యవస్థలకు డెడ్ ఎకానమీగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అభివర్ణించారు. రష్యా వంటి శత్రుశక్తులతో భారత్ వ్యాపారం చేస్తోందని ఆరోపించారు. అలాగే రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్‌పై విమర్శలు వర్షం కురిపించారు. ఆయనను విఫలమైన అధ్యక్షుడిగా అభివర్ణించారు. తాను ఇప్పటికీ అధ్యక్షుడని దిమిత్రి మెద్వెదేవ్ భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతుందని, అది యుద్ధానికి దారితీయొచ్చని దిమిత్రి హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ కౌంటర్ వేశారు.రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారీగా టారిఫ్స్ విధిస్తామని భారత్‌తో సహా పలు దేశాలను ఇటీవల పలుమార్లు హెచ్చరించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఈ క్రమంలో ఇదే కారణాన్ని చూపుతూ భారత దిగుమతులపై 25శాతం సుంకాలను బుధవారం విధించారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటని అన్నారు. ఈ సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించారు. చాలా కాలంగా భారత్ తమకు మిత్ర దేశంగా ఉందని, అయినప్పటికీ భారత్ విధిస్తున్న అధిక సుంకాల కారణంగా ఇన్నేళ్లలో అమెరికాతో చాలా తక్కువ వాణిజ్యం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. "అమెరికాకు భారత్ చాలా ఏళ్లుగా మిత్రదేశం. అయినా మేము ఇండియాతో చాలా తక్కువ వ్యాపారం చేశాం. ఎందుకంటే వారు ప్రపంచంలోనే అధిక సుంకాలు విధిస్తున్నారు. ఏ దేశంలోనూ లేనంత కఠినమైన ద్రవ్యేతర వాణిజ్య అడ్డంకులను కలిగి ఉన్నారు. భారత్ తో అమెరికాకు భారీ వాణిజ్య లోటు ఉంది. రష్యా నుంచి భారత్ చాలా వరకు సైనిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తోంది. ఓ వైపు ఉక్రెయిన్ లో రష్యా చేస్తున్న దాడుల్లో మరణాలను అడ్డుకోవాలని అందరూ చూస్తుంటే భారత్ మాత్రం రష్యా నుంచి కొనుగోళ్లు చేస్తోంది. ఇది ఏ మాత్రం మంచిది కాదు. అందుకే అమెరికాలోకి దిగుమతయ్యే భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నాం. రష్యాతో భారత్ వాణిజ్యం కారణంగా పెనాల్టీ కూడా విధించనున్నాం" అని ట్రంప్ ట్రూత్ సోషల్ పోస్ట్ లో పేర్కొన్నారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. భారతదేశంపై 25శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే పాకిస్థాన్‌తో కీలకమైన చమురు ఒప్పందాన్ని ఖరారు చేసినట్లు తెలిపారు. పాకిస్థాన్‌లోని అపారమైన చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి అమెరికా, పాకిస్థాన్‌లు కలిసి పనిచేస్తాయని ఆయన వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా పాకిస్థాన్, భవిష్యత్తులో భారత్‌కు కూడా చమురు అమ్ముకోవచ్చని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' పోస్ట్‌లో ఈ ఒప్పందం వివరాలను పంచుకున్నారు. 'పాకిస్థాన్ దేశంతో ఒక ఒప్పందం చేసుకున్నాం. పాకిస్థాన్, అమెరికా కలిసి అక్కడి భారీ చమురు వనరులను అభివృద్ధి చేయనున్నాయి. ఈ భాగస్వామ్యానికి నేతృత్వం వహించే చమురు కంపెనీని ఎంపిక చేసే ప్రక్రియలో ఉన్నాం. ఎవరు చెప్పగలరు, ఒకరోజు భారత్‌కు పాకిస్థాన్ చమురును అమ్మవచ్చేమో' అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ట్రంప్ చేసిన ఈ ప్రకటన అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒకవైపు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కారణంగా చూపుతూ ఆగస్టు 1 నుంచి 25 శాతం సుంకాలను విధించారు. ఆ తర్వాత కాసేపటికే పాకిస్థాన్‌తో చమురు ఒప్పందం చేసుకోవడమే కాకుండా, భారత్‌కు వాటి అమ్మకాల ప్రస్తావన రావడం వ్యూహాత్మకంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. పాకిస్థాన్‌లో భారీ చమురు నిల్వలు ఉన్నాయనే వాదన కొత్తది కాదు. అయితే వాటిని సమర్థవంతంగా వెలికితీసి, అంతర్జాతీయ మార్కెట్‌లోకి తీసుకురావడం సవాళ్లతో కూడుకున్నది.ప్రపంచ దేశాలతో వాణిజ్య చర్చలపై కూడా ట్రంప్ స్పందించారు. పలు దేశాల నాయకులతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. అన్ని దేశాలు అమెరికాను సంతోషపెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. దక్షిణ కొరియాతో చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆ దేశంపై 25 శాతం టారిఫ్ ఉన్నప్పటికీ, టారిఫ్ తగ్గింపుకు కొరియా ఒక ప్రతిపాదన చేసిందని వివరించారు. ఇతర దేశాల నుంచి కూడా అమెరికాపై టారిఫ్ తగ్గింపునకు ఆఫర్లు వస్తున్నాయని ఇవి తమ వాణిజ్య లోటును గణనీయంగా తగ్గించడంలో సహాయపడతాయని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## పీఎం కిసాన్ సంపద యోజనకు రూ.6520 కోట్లు

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. వ్యవసాయ రంగానికి గత పదేళ్లలో 9 లక్షల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు %చీజజజ%కి భారీగా నిధులు కేటాయించారు. నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ..%చీజజజ%కి కు రూ.2 వేల కోట్లు ఆర్థిక సాయాన్ని ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రాంట్-ఇన్-ఎయిడ్ కింద నాలుగేళ్లపాటు దీన్ని అందిస్తారు. రుణాల కింద మరిన్ని నిధులు సమకూర్చుకోవడానికి ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని ప్రభుత్వం వెల్లడించింది. ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో 8.25లక్షలకు పైగా ఉన్న సహకార సంఘాల్లోని 29 కోట్ల మంది సభ్యులకు ఈ కార్పొరేషన్ రుణాలు అందిస్తుంది. వీరిలో 94శాతం మంది రైతులే ఉన్నారు. కేంద్రం అందించే ఈ ఆర్థిక సాయం ద్వారా అదనంగా మరో రూ.20వేల కోట్ల రుణాలను ఎన్‌సీడీసీ సమకూర్చుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎన్‌సీడీసీ రుణ రికవరీ రేటు 99.8శాతంగా ఉండగా.. సున్నా ఎన్‌పీఏ ఉన్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. పీఎం కిసాన్ సంపద యోజనకు రూ.6520 కోట్లు కేటాయించారు. దేశవ్యాప్తంగా 100 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. యూపీ లోని ఇటార్సీ నుంచి నాగ్‌పూర్ వరకు కొత్త హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. శంభాజీ నగర్-పర్బనీ మధ్య రైల్వే డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## రోహింగ్యాలు చొరబాటుదారులా.. శరణార్థులా?

మొదటిపేజీ తరువాయి..

శరణార్థులుగా ప్రకటించేందుకు అర్హులేనా? అని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.. అసలు రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేల్చాలని ఆదేశించింది. ఒకవేళ రోహింగ్యాలు చొరబాటుదారులైతే బహిష్కరిస్తున్నారా? అని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, రోహింగ్యాల బహిష్కరణకు కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న చర్యలేంటని కూడా అత్యున్నత న్యాయస్థానం కేంద్రాన్ని కోరింది. న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్.కోటీశ్వర్ సింగ్ లతో కూడిన బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒకవేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే, వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని పిటిషనర్ల తరఫున న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది. ప్రతి బుధవారం వీటిని విచారించేందుకు సమయాన్ని కేటాయిస్తామని పేర్కొంది. కాగా, రోహింగ్యాలు దేశంలో 12 రాష్ట్రాల్లో నివసిస్తున్నట్లు- కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ, ఢిల్లీ, యూపీ, వెస్ట్ బెంగాల్, తమిళనాడులో అధికంగా, మరికొన్ని రాష్ట్రాల్లో తక్కువగా రోహింగ్యాలు ఉన్నట్టు- సమాచారం.

## నిపుణులతో చర్చించి నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది.

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై



అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు- పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంతన్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు'అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు- ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు- స్పష్టం చేశారు. 'ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది'అంటూ ఆక్షేపించారు.

## సబ్సిడీ యూరియా అక్రమ రవాణా చేస్తున్న ఆరుగురిపై కేసులు :డీఎస్పీ కె శివరాంరెడ్డి

చిట్యాల జూలై 31(సాక్ష్యం): వెలిమినేడు పీఏసీఎస్ ద్వారా సబ్సిడీపై అందుతున్న యూరియాను అక్రమంగా రవాణా చేసి, రైతులకు కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన వ్యవహారంపై చిట్యాల పోలీసులు ఆరుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు నల్లగొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి వెల్లడించారు. గురువారం చిట్యాల పోలీస్ స్టేషన్‌లో సీఐ కె నాగరాజు తో కలిసి ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు తెలిపారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో గత కొన్ని నెలలుగా బీహార్ రాష్ట్రం బీర్పూర్‌కు చెందిన వాసుదేవ్ శంకర్ యాదవ్ అనే వ్యక్తి దాబా హోటల్ నిర్వహిస్తూ, అదనపు ఆదాయ లక్ష్యంతో డీఈఎఫ్ (డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్) తయారీ కేంద్రాన్ని నడుపుతున్నాడు. ఈ కేంద్రాన్ని అదే గ్రామానికి చెందిన టేకుల అంజిరెడ్డి అనే వ్యక్తి స్థలంలో గోడౌన్ ఏర్పాటు చేసి, అక్రమంగా సబ్సిడీ యూరియాను ఉపయోగిస్తూ తయారీ చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేంద్రంను నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో పాటు, వ్యవసాయ ఉద్దేశాల కోసం ఉద్దేశించిన సబ్సిడీ యూరియాను వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి, మొత్తం ఆరుగురు నిందితులను గుర్తించి, వారిపై ఫిర్యాదు ఆధారంగా క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఈ కేసులో ఇంకా ఇతరులు పాత్ర వహించి ఉంటే, వారి విషయంలోనూ విచారణ కొనసాగుతుందని డీఎస్పీ తెలిపారు. రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ఎరువులను ఈ తరహాలో దుర్వినియోగం చేయడం వల్ల రైతులకు నష్టమే కాకుండా, వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ కేసు చేదనలో చురుకుగా వ్యవహరించిన నార్కెట్పల్లి సిఐ నాగరాజు , చిట్యాల ఎస్సై రవికుమార్, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్స్ వెంకట్ , ఖలిం, సాయి, గణేష్, జాన్ రెడ్డి, వెంకటేశ్వర్లను డిఎస్పి అభినందించారు.

## నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ.

చిట్యాల జూలై 31(సాక్ష్యం): చిట్యాలలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం విధులకు హాజరు కాకపోవడమే కాకుండా పాఠశాల నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపణల నేపథ్యంలో వెంటనే జిల్లా అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్



చేశారు. గురువారం ఎస్ఎఫ్ఎఐ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర చిట్యాలకు చేరుకోగా, యాత్ర బృందం చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం గత మూడు రోజులుగా విధులకు హాజరుకాలేదని, పాఠశాల నిధుల దుర్వినియోగం జరిగినట్లు వారికి తెలిసినట్లు తెలిపారు. పాఠశాలకు మంజూరైన నిధులతోపాటు వివిధ ఖాతాలలో వచ్చిన మొత్తం సుమారు ఏడులక్షల రూపాయల నిధులు హెచ్ఎం అక్రమంగా వాడినట్లు వారు ఆరోపించారు. దీనిపై తక్షణమే విచారణ జరిపి సంబంధిత హెచ్ఎంను సస్పెండ్ చేయాలని వారు జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. ఈ సైకిల్ యాత్ర బృందానికి చిట్యాల లో డీవైఎఫ్ఎఐ సంఘం మండల అధ్యక్షుడు పంది నరేష్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదానాయక్, కుంచం కావ్య, డివిజన్ కార్యదర్శి ముస్కు రవిందర్, కోనే రమేష్, స్పందన, జగదీష్, జగన్, నవదీప్, వీరన్న, ప్రజీత్, ఇమాన్యూల్, రాకేష్, అనిల్, మణి, ప్రవీణ్, వినోద్ పాల్గొన్నారు.

# సీల్డ్ కవర్‌లో భవితవ్యం!?

మొదటిపేజీ తరువాయి..

115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ- (ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది.



అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# స్థానిక ఎన్నికల్లో మద్దతివ్వండి

మొదటిపేజీ తరువాయి..

మీనాక్షీ నటరాజన్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగిలో నిర్వహించిన సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. "ప్రభుత్వంలో ఉన్నారు.. పాదయాత్ర ఎందుకు?" అని కొందరు అంటున్నారని.. ఉచిత బస్సు నుంచి రేషన్ కార్డుల వరకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని.. ప్రజలకు ఇంకా ఏం కావాలో తెలుసుకునేందుకు, వారి బాగోగులు తెలుసుకునేందుకు, వారికి వాస్తవాలు తెలియజేసి, మరింత చేరువయ్యేందుకు జనహిత పాదయాత్ర ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఎన్నో యాత్రలు, పాదయాత్రలు చేస్తేనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా భౌగోళికంగా, సామాజికంగా దేశంలోని వాస్తవ పరిస్థితులను రాహుల్ గాంధీ అర్థం చేసుకున్నారని చెప్పారు.



## సరోగసి పేరుతో సృష్టిలో మోసాలు

మొదటిపేజీ తరువాయి..

సరోగసీ చేయకపోయినా చేసినట్లు నమ్మించి పలువురు దంపతులను మోసం చేశారని.. ఈ విషయాన్ని డాక్టర్ నమ్రత అంగీకరించారని పేర్కొన్నారు. రాజస్థాన్ దంపతులనూ సరోగసీ విషయంలోనూ నమ్రత మోసం చేశారు. వాళ్లు డీఎన్ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో.. విషయం బయట పడుతుందని తప్పించుకున్నారు. కొన్ని రోజుల సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని వారికి చెప్పారు. వినకపోవడంతో తన కుమారుడితో రాజస్థాన్ దంపతుల్ని బెదిరించారు. సరోగసీ పేరుతో 'సృష్టి'సెంటర్ చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే వారిని సరోగసీ వైపు మళ్లించి డబ్బులు దోచుకున్నారు. ఏపీలో కొంతమంది ఏఎన్ఎంల సహాయం కూడా తీసుకున్నారు. గాంధీ ఆస్పత్రి అనస్థీషియన్ డాక్టర్ సదానందం వీరికి పూర్తిస్థాయిలో సహకరించారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

## ఆత్మీయ వీడ్కోలు

మొదటిపేజీ తరువాయి..

పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం,దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ -అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.



## ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

చెన్నై,జూలై31(సాక్ష్యం): తమిళ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. దివంగత నేత జయలలితకు అత్యంత నమ్మకస్థుడుగా ఉన్నమాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఎన్డీయే నుంచి వైదొలగారు. ఈ మేరకు మాజీ మంత్రి, సెల్వంకు నమ్మినబంటు రామచంద్రన్ ప్రకటించారు. ఆయన ప్రకటిస్తున్న సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు. మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు- ప్రకటించడం గమనార్హం. ఎన్డీయే కూటమితో పూర్తిగా సంబంధాలు తెంచుకున్నట్లు- ఆ ప్రకటనలో తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పన్నీర్ సెల్వం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నట్లు- పేర్కొన్నారు. పొత్తుల గురించి ఇప్పుడు ప్రస్తావించాల్సిన సమయం కాదని, ఎన్నికల ముంగిట ఆ అంశం గురించి మాట్లాడతామని అన్నారు. మరోవైపు ఇటీవల సినీనటు-డు విజయ్ ప్రారంభించిన తమిళ వెట్రి కళగ (టీవీకే)తో ఓపీఎస్ చేతులు కలిపే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## నాచారం మెయిన్ రోడ్ లో యూకే సినీ ఫ్లెక్స్ ను ప్రారంభించిన నిర్మాత దిల్ రాజు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సికింద్రాబాద్, జూలై 31 (సాక్ష్యం) నాచారం ప్రధాన రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యూకే సినీ ఫ్లెక్స్ సాయంత్రం





లాంఛనంగా ప్రారంభమైంది. సినీ నిర్మాత దిల్ రాజు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి స్థానిక టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ నిర్వాహకులు ఉదయ్ కుమార్ శుభకాంక్షలు తెలిపారు.
హైదరాబాద్ కు కొత్త సినిమా ప్రపంచం యూకే సినీప్లెక్స్ నాచారంఅన్నారు. అత్యంత విలాసవంతమైన అనుభవం. వినోదానికి నూతన శిఖరం అని వారు తెలిపారు.
నగరంలో వినోదానికి సంబంధించిన దృశ్యం మరో మెట్టు పైకి వెళుతోంది నాచారం హృదయంలో నూతనంగా ప్రారంభమవుతున్న యూకే సినీప్లెక్స్, ఒక విలాసవంతమైన 4-స్క్రీన్ మల్టిప్లెక్స్. ఇది కేవలం సినిమా థియేటర్ మాత్రమే కాదు ఇది ఓ అనుభూతి. అత్యాధునిక సాంకేతికతతో పాటు, అత్యుత్తమ సౌకర్యాలు కలిగిన ఈ సినీప్లెక్స్ సినిమా ప్రేమికులకు, కుటుంబాలకు ప్రీమియం అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది అని మృదువైన సీటింగ్, ప్రీమియం రీక్లైనర్లు, సౌకర్యవంతమైన సోఫాలు, అట్మోస్ సౌండ్, లేజర్ ప్రొజెక్షన్ మరియు సిల్వర్ స్క్రీన్లు %-% ప్రతి అంశం ప్రేక్షకులను ఒక సినిమాటిక్ ప్రపంచంలోకి తీసుకెళ్లేలా రూపొందించబడింది. దీనితో పాటు, లైవ్ కౌంటర్లు, పిజ్జాలు, శాండ్విచ్లు, డెజర్టు వంటి రుచికరమైన ఫుడ్ అండ్ బివరేజెస్ కూడా అందుబాటులో ఉన్నాయి అని వారు తెలిపారు. యూకే సినీప్లెక్స్ నాచారం లో ఆగస్టు 31 నుండి ప్రజలకు అందుబాటులోకి రానుంది వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, విద్యా స్రవంతి, సోమయాజులు తో పాటు బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిరుమర్తిపై అనవసర విమర్శలు తగవు: అరూరి శ్రీశైలం

చిట్యాల జులై 31 (సాక్ష్యం): ప్రజల కోసం నిరంతరం పనిచేసే నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై వెలిమినేడు టిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అనవసర విమర్శలు చేయడం చదదని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరూరి శ్రీశైలం అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఒక పదవిలో ఉన్న వ్యక్తిగా తన స్థాయిని మరిచి చేసిన వ్యాఖ్యలపై వెంటనే వెంటనే చిరుమర్తి లింగయ్య కు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. యూరియా అక్రమ రవాణాపై సమగ్ర విచారణ చేపట్టి అసలు నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ




సమావేశంలో పార్టీ మాజీ అధ్యక్షుడు బొంతల రామకృష్ణారెడ్డి, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాతి శ్రీనివాస్, పైళ్ల రఘుమారెడ్డి, దేవిరెడ్డి సందీప్ రెడ్డి, కూరకుల విజయ్‌కుమార్, అర్రూరీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

### ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసిఐసిఐ?

న్యూఢిల్లీ,జూలై31(సాక్ష్యం): యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు- ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు- సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు- నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు- ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.



## శ్రావణమాసం సందర్భంగా సాయి మందిరంలో ప్రత్యేక పూజలు

కోదాడ జులై 31 :
కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం సాయి మందిరంలో శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన





అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం నాడు దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. దాతలను దేవాలయ చైర్మన్ ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనిల్ బాబు, ఏదులాపురం శ్రీనివాస్ రావు, శరబయ్య, అర్చకులు సాయి శర్మ, కోళ్లూరి శేషు పాల్గొన్నారు.

## ది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు

కోదాడ జులై 31( సాక్ష్యం)
ది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం సంఘ సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అర్వపల్లి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, ఉ






పాధ్యక్షులు చాప గోవిందరావు, సహాయ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాసరావు, కోశాధికారిగా సముద్రాల బద్రిష్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అభినందనలు తెలిపి మాట్లాడారు. అనంతరం గుమస్తాల సంఘం కార్యవర్గానికి కూడా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా అనంతు సైదులు, ఉపాధ్యక్షులుగా వెంకట రాజారావు, ప్రధాన కార్యదర్శిగా వేమూరి నరసింహమూర్తి, సహాయ కార్యదర్శి పల్లా నాగరాజు, కోశాధికారిగా కొల్ల సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గట్ల కోటేశ్వరరావు సభా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పిన్నపురెడ్డి వీరారెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటేశ్వరరావు, వెంపటి మధుసూదన్, ఓరుగంటి పురుషోత్తం, చల్ల ప్రకాష్, పర్వతాలు,అలీ భాయ్, రఘు,సాయి, వీరయ్య, గరినే శ్రీధర్, తూనం కృష్ణ,రామినేని శ్రీనివాసరావు, యలమందల నరసయ్య, కనగాల నాగేశ్వరరావు, ఆవుల రామారావు, తోట శ్రీను,పైడిమర్రి వెంకటనారాయణ పాల్గొన్నారు.

## నల్లబండగూడెం సాయిమందిరంలో నేడు వరలక్ష్మి వ్రతాలు

### ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు

కోదాడ జులై 31 (సాక్ష్యం )
కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం సాయిమందిరంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా నేడు వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు తెలిపారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై వరలక్ష్మి వ్రతాలను విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.



# విద్యుత్ శాఖ పగిడి పుల్లయ్య వెంకటమ్మ పదవీ విరమణ

మిర్యాలగూడ, జూలై 31 (సాక్ష్యం న్యూస్): నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో 31-07-2025 రోజున పదవీ విరమణ చెందుతున్న సీనియర్ విద్యుత్ బిసి నాయకులు పగిడి పుల్లయ్య వెంకటమ్మ లైన్ మెన్ వారిని విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున విద్యుత్ బిసి సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు బచ్చు రామచందర్ అధ్యక్షతన పదవీ విరమణ ఫంక్షన్ మిర్యాలగూడ డివిజన్ ఆఫీసులో జరిపించడం జరిగినది పదవి విరమణ కు ముఖ్య అతిథులుగా ఎం శ్రీనివాస చారి, ఏడిఈ కోడిరెక్క రవికుమార్, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, టౌన్ టు ఏఈ రవీందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, నల్గొండ జిల్లా అధ్యక్షులు వై వి గిరి మాట్లాడుతూ పదవి విరమణ ఫంక్షన్ కు 1104 యూనియన్, 327 యూనియన్, టి ఆర్ వి కె ఎస్ యూనియన్, ఎస్సీ ఎస్టీ సంఘాలు, మైనార్టీ, ఓసి అసోసియేషన్, అధికారులు ఉద్యోగులు మహిళా ఉద్యోగులు కార్మికులు కుటుంబ సభ్యులు పాల్గొని ఘనంగా సన్మానించారు పుల్లయ్య లైన్మెన్ వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఈ సంస్థలో ఒక భాగమై మీ జ్ఞానాన్ని మీ అనుభవాన్ని తోటి వారితో కలిసి పంచుకున్నందుకు మన సంస్థకు మీ ఎనలేని కృషికి మీ సేవకి ధన్యవాదాలు తెలియజేస్తూ వృత్తిలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి పలువురి మన్ననలు పొందిన మీరు పదవి విరమణ చెందుతున్న సందర్భంగా మన విద్యుత్తు బీసీ అసోసియేషన్ తరపున పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమైన అనుభవాన్ని ఇచ్చారు మీ మార్గదర్శకత్వంలో మీ అనుభవ మరియు పని పట్ల మీకున్న అంకితభావం మాకెంతో విలువైనవి మీ చిరునవ్వు మీ మృదువైన స్వభావము ఎప్పటికీ గుర్తుండిపోతాయి మీ అనుభవము మీ జ్ఞానము మాకు ఎప్పుడూ ఉపయోగపడతాయి మీ పదవి విరమణ జీవితం సంతోషంగా ఆరోగ్యంగా ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నాము మీరు ఎల్లప్పుడూ మాకు స్ఫూర్తిగా ఉంటూ మీ పదవి విరమణ జీవితం భార్యాపిల్లలతో ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా బీసీ సంఘం ద్వారా కోరుకుంటున్నాము మీకు మీ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అండగా ఉంటూ మీ కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలకాలం విలసిల్లాలని ఆ భగవంతుడు చల్లని చూపులు మీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మరొక్కసారి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, చంద్రశేఖర్, గంజి పాండురంగ, హరికిషన్, కొండల్, పగిడి పుల్లయ్య వారి కూతుర్లు కుమారుడు అల్లుళ్ళు వినయ, అనుష, నవీన్, మురళి, హరి, షఫీ, తోట వెంకటేశ్వర్లు, కొండల్ నాయక్, రిజ్వాన్, సైదులు, కృష్ణారెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారెంతటి వారైనా ఉపేక్షించేది లేదు

### మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య

మిర్యాలగూడ, జూలై 31 (సాక్ష్యం న్యూస్): నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో తేదీ 23.07.2025 రోజు రాత్రి మూడు గంటల సమయంలో తడకమళ్ళ గ్రామం సెంటర్లోని ఎంపీపీ ఎస్ పాఠశాల ముందు పార్కు చేసి ఉన్న మిర్యాలగూడ డిపోకు చెందిన %+ 05 % 0047 ఆర్టీసీ బస్సు ని గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టినారు అనే విషయంలో ఆర్టీసీ బస్ కండక్టర్ %జన% బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, తడకమళ్ళ గ్రామస్తుడు అయిన కుసుమ సుదర్శన్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి, వయస్సు 42 సంవత్సరాలు, కులం: రెడ్డి, వృత్తి : వ్యవసాయం అను వ్యక్తి తాను తన గ్రామ శివారులోని పొల%శీ% పక్కనే గల సబ్ స్టేషన్ యొక్క భూమిని ఆక్రమించిన విషయమై గ్రామస్తులు అందరికీ తెలిసి దాని గురించే చర్చించుకుంటున్నారని, ఏవిదంగా అయిన దానిని దృష్టి మరలచాలని ఉద్దేశంతో, తన గ్రామస్తుడు మరియు సహచరుడైన తంగేళ్ల జానకి రెడ్డి తండ్రి రామ్ రెడ్డి, వయసు 30 సంవత్సరాలు, కులం: రెడ్డి, వృత్తి వ్యవసాయం అను అతనితో కలిసి, పథకం ప్రకారం తేదీ 23.07.2025 రోజు అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఇద్దరు కలిసి ఒక క్యాన్ లో కొంత డీజిల్ ను సుదర్శన్ రెడ్డి ఇంటి నుండి తీసుకొని ఒక కాగడాను తయారు చేసుకుని గ్రామ సెంటర్లో పార్కింగ్ చేసి ఉన్న ఆర్టీసీ బస్సు వద్దకి వెళ్లి బస్సు కుడి వైపున డ్రైవర్ సీటు వద్ద నుండి లోపలికి ప్రవేశించి లోపల డీజిల్ ని చల్లి కాగడాతో అంటించి తగలబెట్టినారు తదుపరి ఎవరికీ అనుమానం రాకుండా గ్రామం నుండి ఎటో వెళ్ళి ఈరోజు వారు ఇంటికి వస్తుండగా తడకమళ్ళ గ్రామ శివారులోని సబ్ స్టేషన్ వద్ద పట్టుబడి చేసి వారిని ప్రశ్నించగా, వారు చేసిన నేరాన్ని అంగీకరించిగా పంచుల సమక్షం లో ఒప్పుకోలు పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి వారు నేరం చేసిన రోజు ధరించిన బట్టలను, ఒక లైటర్ ను మరియు వారి ఇద్దరి సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకోనైనది 1. కుసుమ సుదర్శన్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి అను వ్యక్తి పై మొత్తం (8) కేసులు కలవు 1) క్రైమ్ నెంబర్.188/2010 యూఎస్ 379 ఐపీసీ, మిర్యాలగూడ రూరల్ పోలీస్ 2) క్రైమ్ నెంబర్ 277/2016 యూఎస్ 324 రెడ్ విత్ 34 ఐపిసి మిర్యాలగూడ రూరల్ పోలీస్ 3) క్రైమ్ నెంబర్ .244/202 యూఎస్ 4 118(1), 351(2) రెడీ విత్ 3(5) బి.ఎన్.ఎస్ మిర్యాలగూడ రూరల్ పోలీస్ 4). క్రైమ్ నెంబర్. 267/2025 యూఎస్ 329, 324(4), 126(2), 351(2), 352 రెడ్ విత్ 3(5) బి ఎం ఎస్ మిర్యాలగూడ రూరల్ పోలీస్ 5). క్రైమ్ నెంబర్.3/2025 యూఎస్ 329(3), 324(4) బి ఎం ఎస్ వేములపల్లి పోలీస్ 6). క్రైమ్ నెంబర్. 286/2025 యూఎస్ 61(2), 326 (%స్త్ర%) రెడ్ విత్ 3(5) బి ఎన్ ఎస్ సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్టివ్ -1984 ఆఫ్ పోలీస్ మిర్యాలగూడ రూరల్ 7). క్రైమ్ నెంబర్. 292/2025 యూఎస్ 329(3), 324(4) బి ఎన్ ఎస్ %డ% సెక్షన్ 3 ఆఫ్ టిడిపిపీ యాక్టివ్ ఆఫ్ పోలీస్ మిర్యాలగూడ రూరల్ 8 క్రైమ్ నెంబర్. 299/2025 యూఎస్ 329(3), 351(2) బి ఎం ఎస్ ఆఫ్ పోలీస్ మిర్యాలగూడ రూరల్. 2. తంగేళ్ల జానకి రెడ్డి తండ్రి రామ్ రెడ్డి అను వ్యక్తి పై మొత్తం (5) కేసులు కలవు 1) క్రైమ్ నెంబర్254/2019 యూఎస్379,426 ఐపిసి ఆఫ్ మిర్యాలగూడ రూరల్ పోలీస్ 2. నంబర్ 258/2019 యూఎస్ 379,426 ఐపీసీ ఆఫ్ మిర్యాలగూడ రూరల్ పోలీస్ 3) క్రైమ్ నెంబర్.321/2024 యు ఎస్ 303(2) బి ఎం ఎస్ సెక్షన్ 3 ఆఫ్ పి డి పి యాక్ట్ మిర్యాలగూడ 4) క్రైమ్ నెంబర్. 299/2025 యూఎస్ 329(3), 351(2) బి ఎన్ ఎస్ ఆఫ్ పిఎస్ మిర్యాలగూడ రూరల్ 5) క్రైమ్ నెంబర్. 286/2025 యూఎస్ 61(2), 326 (%స్త్ర%) రెడ్ విత్ 3(5) బి ఎన్ ఎస్ సెక్షన్ .3 ఆఫ్ పి డి పి యాక్టివ్ -1984 పోలీస్ మిర్యాల రూరల్ ఉన్నతాధికారుల సూచనల మేరకు పై ఇద్దరు నేరస్తులపైన రౌడీషీట్ ఓపెన్ చేయడం జరిగింది. అదేవిధంగా మిర్యాలగూడ మరియు ఇతర ప్రాంతాల్లో ఎవరైనా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేయడము ఆక్రమించుకోవడం ల్యాండ్ గ్రాబిOగ్ చేసుకోవడానికి ప్రయత్నించడం లాంటి చర్యలకు పాల్పడినట్లైతే ఎంతటి వారినైనా వారి పైన కఠినమైన చర్యలు తీసుకొనబడును, బాధితులు ఎవరైనా ఇటువంటి వారితో బాధింపబడి ఉంటే నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగలరని మిర్యాలగూడ రూరల్ పోలీస్ వారు తెలిపారు.



## వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

### కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంసిపిఐ(యు) జిల్లా బృందం

వరంగల్ జులై31 (సాక్ష్యం న్యూస్ ): వరంగల్ జిల్లా ప్రజల సౌకర్యార్థం నత్తనడకన సాగుతున్న జిల్లా కలెక్టరేట్ సముదాయపనులను వేగవంతం చేసి



త్వరితగతిన ప్రారంభించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసీపీఐయు వరంగల్ జిల్లా ప్రతినిధి బృందం అజా%శీ%జాహి మిల్ గ్రౌండ్ లో నిర్మిస్తున్న వరంగల్ జిల్లా కేంద్ర కార్యాలయ నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించింది.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జిల్లాల విభజన జరిగి అనేక సంవత్సరాలు గడుస్తున్న వరంగల్ జిల్లా ప్రజలకు జిల్లా కార్యాలయాలు సొంత జిల్లాలో లేకపోవడం ఎంతో అసౌకర్యాన్ని గురి చేస్తున్నదన్నారు. పరిపాలన సౌకర్యార్థం అధికార యంత్రాంగాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జిల్లాలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన వరంగల్ జిల్లా ప్రజలకు మాత్రం ఒరిగింది శూన్యమన్నారు. పైగా పక్క జిల్లా అయినా హన్మకొండ జిల్లాలోనే కలెక్టర్ కార్యాలయం ఇతర ఆఫీసులు ఉండడం అన్యాయం అన్నారు. గత ప్రభుత్వం , ప్రస్తుత ప్రభుత్వం గానీ చిత్తశుద్ధి ప్రదర్శించడం జరగటం లేదని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను ప్రారంభించి మూడు సంవత్సరాలు కావస్తున్న పనులు నత్తనడకన నడుస్తున్నాయని విమర్శించారు. పనుల్లో నాణ్యత లోపం కనబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రయోజనాలను అవసరాలను గుర్తించకుండా స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం వరంగల్ జిల్లా ప్రజలను బలి పశువులను చేస్తున్నారని అభివృద్ధిలో చాలా వెనుకబడిపోయిందన్నారు. రాష్ట్రానికి వరంగల్ నగరాన్ని రెండో రాజధానిగా చేస్తామని చెప్పిన పాలకులు అది విస్మరించి కనీసం జిల్లా కలెక్టర్ కార్యాలయం సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యేలు తక్షణమే పట్టించుకోని జిల్లా కేంద్ర కార్యాలయాలను త్వరితగతిన పూర్తి అయ్యేవిధంగా చర్యలు చేపట్టి క్షేత్రస్థాయిలో నాణ్యమైన పనులు జరిగే విధంగా అధికార యంత్రాంగాన్ని పురమాయించాలని డిమాండ్ చేశారు. ఎంతో చారిత్రాత్మకమైన వరంగల్ జిల్లా నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ మల్లికార్జున్ ఐతమ్ నాగేష్ గణిపాక ఓదేలు తాటికాయల రత్నం నగర నాయకులు మహమ్మద్ మెహబూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట - నెక్కొండ రోడ్డును మరమ్మత్తులు చేయాలి

### సీపీఎం పార్టీ డిమాండ్

నర్సంపేట జులై31 (సాక్ష్యం న్యూస్ ) : నెక్కొండ నర్సంపేట ప్రధాన రహదారి కాకతీయ నగర్ ప్రాంతంలో రోడ్డు గుంత మయంగా మారిన ప్రాంతాన్ని సీపీఎం నాయకులు పరిశీలించారు.





ఈసందర్భంగా సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు మాట్లాడుతూ నర్సంపేట నుండి నెక్కొండ కి వెళ్లే వాహనదారులకు అక్కడి రోడ్డు ఇబ్బందిగా మారింది,నిత్యం రోడ్డు ప్రమాదాలు కూడా జరిగిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. వర్షం వస్తె వర్షం నీరు ఆ గుంతలో ఉండటం వలన వాహనదారులకు రాత్రి సమయంలో గుంత కనిపించకుండా ఉంది. ఆ సందర్భంలో కిందపడిపోయిన సందర్భంలో వాహనదారులకు కాళ్ళు చేతులకు గాయాలపాలు అయ్యారని అన్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా సంబధిత అధికారులు గుంతలుగా మారి ఉన్న ప్రాంతాలను పరిశీలించి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు కలకోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న, గణిపాక విలియంకెరీ, యాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆత్మ రక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే చాలా అవసరం

### – సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ భార్గవ్

చౌటుప్పల్ జులై 31 (సాక్ష్యం )

ఇటీవలి కాలంలో అమ్మాయిలపై జరుగుతున్న దాడుల దృష్ట్యా ఆత్మరక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే చాలా అవసరమని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ భార్గవ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటి పరిధిలోని గాంధీ పార్క్ వద్ద గల ప్రతిభ వొకేషనల్ జూనియర్ కళాశాల, శ్రీ మేధ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ఉచిత



కుంగ్ ఫూ, కరాటే శిక్షణా కార్యక్రమాన్ని కుంగ్ ఫూ, కరాటే బ్లాక్ బెల్ట్ బొడ్డు పరమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఎస్ ఐ హాజరై ప్రారంభించి మాట్లాడుతూ..విధ్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ , ఫేస్బుక్ లలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఉంచకూడదని తెలిపారు. విధ్యార్థులు విధ్యపై ఆసక్తి పెంచుకొని లక్ష్యసాధనకై కృషి ఛేయాలని సూచించారు. ఇలాంటి విద్యార్థుల ఆత్మరక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి ,ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, , లింగస్వామి, రాజు, నిరంజన్, బాలక్రిష్ణ , రాజేష్, జ్యోతి, రజిత, నవ్య , జ్యోతి, భాగ్యలక్ష్మి , రాణి , విధ్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూలకంటి రంగారెడ్డికి వినతిపత్రం అందజేసిన ప్రైవేటు కళాశాల యాజమాన్యం

చౌటుప్పల్ జూలై 31 (సాక్ష్యం )

చౌటుప్పల్ మండలం ,కోయ్యలగూడెం గ్రామంలో ప్రైవేటు జూనియర్ , డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యులు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. గత నాలుగు సంవత్సరాల




నుండి స్కాలర్షిప్ లు రాక ఇబ్బందులు పడుతున్నామని, కనీసం కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్నామని, అధ్యాపకులకు జీతాలు ఇవ్వడానికి, కాలేజీ బిల్డింగ్ లకు అద్దెలను చెల్లించడానికి చాలా ఇబ్బంది పడుతున్నామని జూలకంటి రంగారెడ్డి కి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి స్పందిస్తూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సిపిఎం పార్టీ తరఫున తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్యాలు బత్తుల శంకర్, గంగాపురం జంగయ్య, వల్ల మల్ల రాజశేఖర్, సిలివేరు శ్రీనివాస్, తదితరులున్నారు.

## నేడు యాదాద్రి పవర్ ప్లాంట్ కు రానున్న డిప్యూటీ సి ఎం భట్టి

### ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ కు శంకుస్థాపన, యూనిట్ -1 ప్రారంభం

మిర్యాలగూడ డివిజన్ జూలై 31 (సాక్ష్యం న్యూస్):

తెలంగాణ ప్రభుత్వం మిర్యాలగూడ డివిజన్లోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు నేడు( ఆగస్టు1న) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి



విక్రమార్క వస్తున్నట్లు అధికారికంగా వెల్లడించారు. మంత్రులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ లతో కలిసి పాల్గొననున్నట్లు వెల్లడించారు. ప్లాంట్లో సకల సౌకర్యాలతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ కు శంకుస్థాపన చేయటంతో పాటు, 1వ యూనిట్ ను జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం 9 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరిన మంత్రులు 10 గంటలకు యాదాద్రి పవర్ ప్లాంట్ కు చేరుకుంటారు. 10:15 గంటల నుండి 11:00 వరకు ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి,11:00 గంటల నుండి 11:45 వరకు యూనిట్ -1ని ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు. 12:00 గంటల నుండి మధ్యాహ్నం1:00 గంట వరకు అధికారులతో సమీక్షా సమావేశం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహిస్తారని, 1:45 గంటలకు తిరిగి బేగంపేట వెళ్లిపోనున్నట్లు తెలిపారు.

# భారత్ నిఘాకు పంగనమాలు పెట్టుతున్న “ కుమార్ “..?

### తొండ ముదిరి ఊసరవెల్లి అవతారంలో “ కుమార్ “

**కెనడా దేశపు క్రిస్టియన్స్ చందాలతో సోకుల రాజా “ కుమార్ “..?**

**వీదేశీయుల డబ్బులతో ఇండియాలో సేవా ముసుగులో అవినీతి..?**

**ప్రతి సేవకు దొంగ బిల్లులతో ఐ.టి.రిటర్న్స్ చూపిస్తూన్న..?**

**క్రిస్టియన్ డబ్బులుతో యంయల్ ఏ సీటు కొనుగోలుకు ప్రయత్నాలు..?**

**అదిమ,బడుగు,బలహీన వర్గాల కుటుంబాలే “కుమార్ “కు ఆదాయ హుండి..?**

మానవత్వం అంటే కరుణ,ప్రేమ,దయ,అహింస మరియు ఇతరులకు సహాయం చేసే గుణం.ఇది మనుషులందరికీ ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం.కుల,మత,ప్రాంతీయ భేదాలకు అతీతంగా అందరినీ ప్రేమించడం,ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం,హింసకు పాల్పడకపోవడం మానవత్వం యొక్క లక్షణాలు.1986లో మానవత్వం అనే ముసుగులో విదేశలలోని క్రిస్టియన్ ల దశమ భాగం పై కన్నేసిన కుమార్ ..



బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:
9మంది సభ్యులతో కూడిన దండుపాళ్యం బ్యాచ్ తయారు చేసుకోని ఈ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తూ..క్రమంగా సంవత్సరాల తరబడి కాలం నెట్టుకొస్తూ,కెనడా, అమెరికా,ఇండియాలో రిలయన్స్ వంటి తదితర విదేశీ,స్వదేశీ కరెన్సీలతో తన పిట్ట గూడు లాంటి సామ్రాజ్యాన్ని మహసామ్రాజ్యాంగ తయారుచేసుకున్న వైనం పై భారతదేశంలో ఎన్ .ఐ.ఏ.,రా,ఇంటర్ పోల్ వంటి దేగకన్ను వంటి నిఘా సంస్థల కన్నుకప్పి “ కుమార్ “ బిక్షగాడి నుండి నేడు రాష్ట్రంలోనే సంపన్నుడులలో ఒకడుగా మారిపోయాడు.ఇందుకు అతను అనుసారించిన మార్గం “ నమ్మిన వాడ్ని మోసం చేయడం “ఎదుటి వాడ్ని అంచనా వేయడం...ఈ నేర్పరితనంతో ఓ జిల్లా ప్రధాన కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తి అయిన “ కుమార్ “ జిల్లా మేజిస్ట్రేట్ ఒక గదిన్నే తనకు అనుకూలంగా అప్పగించడం గమనార్హం..(కుమార్ జీవితంలో ఎదిగిన ప్రతి అడుగు పై సాక్ష్యం దినపత్రిక చేసిన ప్రత్యేక ఇన్విస్టిగేషన్ సమాచారం ద్వారా వరుస కథనాలతో వీక్షకుల ముందుకు రానున్నది అతి త్వరలో...)

## డాక్టరేట్ పురస్కారం అందుకున్న గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ సుబ్బారావు

నర్సంపేట జూలై 31 ( సాక్ష్యం న్యూస్ ): సామాజిక విద్య సేవ విభాగంలో గౌరవ




డాక్టరేట్ ను వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు స్వీకరించారు. విద్యతో వెలుగు నింపుతూ తమ పాఠశాలలో చదువుతూ తల్లిదండ్రులను కోల్పోయిన పేద, ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు పదవ తరగతి వరకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్న గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు కు కేంద్ర ప్రభుత్వ గౌరవ డాక్టరేట్ పురస్కారంతో సత్కరించింది. సామాజిక విద్య సేవ విభాగంలో గౌరవ డాక్టరేట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ప్రొఫెసర్ జగదీష్ ముఖి జీ అస్సాం, నాగాలాండ్ మరియు మిజోరం రాష్ట్రాల మాజీ గవర్నర్ చిరాగ్ పాశ్వాన్ జీ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి మీనాక్షి లేఖి జీ, మాజీ విదేశాంగ సహాయ మంత్రి, చందన్ కుమార్ చౌదరి జీ , ఢిల్లీ శాసనసభ సభ్యుడు సుష్రత్ భారుచా భారతీయ బాలీవుడ్ నటి నవాబ్ నజాఫ్ అలీ ఖాన్ , హైదరాబాద్లోని నిజాం కుటుంబ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెనిజులా, మాల్దీవులు, ఇరాక్, రువాండా, తైమూర్-లెస్టే మరియు బోస్నియా , హెర్జెగోవినా వంటి దేశాల నుండి వివిధ దౌత్యవేత్తలు , రాయబారులు, మంత్రులు విద్యావేత్తల సమక్షంలో డాక్టరేట్ పురస్కారాన్ని గీతాంజలి విద్య సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు అందుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన అనేక సంస్థల మధ్య గీతాంజలి విద్యా సంస్థల ప్రాధాన్యతను సంతరించుకుంది. సామాజిక సేవకు ప్రతీకగా నిలిచిన గీతాంజలి పాఠశాల దశాబ్దాలుగా వందలాది మంది పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన



విద్యను అందిస్తూ వారికి మెరుగైన భవిష్యత్తు నిర్మించేందుకు కృషి చేస్తోంది. ఈ సందర్భంగా గీతాంజలి స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఈ గౌరవం మాకు ప్రోత్సాహం, ఈ సత్కారం మా బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఇంకా ఎక్కువ మంది పేద విద్యార్థులకు చేరువయ్యేలా మా సేవలను విస్తరించబోతున్నాం అని తెలిపారు. ప్రభుత్వం ఇలా ఉత్తమ విద్యాసంస్థలకు గుర్తింపు ఇవ్వడం, ఇతర సంస్థలకు ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజలు, పాఠశాల విద్యార్థులు పూర్వ విద్యార్థులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి.మల్లేష్ ,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ఈసందర్భంగా సుబ్బారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### జిల్లా పౌర సంబంధాల అధికారి రాజేంద్రప్రసాద్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 31 (సాక్ష్యం న్యూస్):
ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు, కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు



కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కొమీరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, లతో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుత్వరబాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి,500 కే గ్యాస్ పంపిణీ, సన్న బియ్యం,రేషన్ కార్డుల, పంపిణీ, ఇందిరా జల గిరి వికాసం, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపుల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు, వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు, జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారధులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు, ఈ సమావేశంలో కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న,ఐలేష్ కుమార్, భరత్, దర్శనం యుగంధర్, సురేష్, డప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, గౌరారపు యుగేందర్, బక్కి యాది, కందుకూరి అనిల్, పరమేష్, పాష, కవిత,రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ కంపెనీల అభివృద్ధిపై తీవ్ర ప్రభావం

హైదరాబాద్(సాక్ష్యం):



రాష్ట్ర ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (OMCs) ₹30,000–35,000 కోట్ల నష్ట పరిహారాన్ని ప్రభుత్వం మంజూరు చేయాలన్న నిర్ణయం అత్యంత సమయోచితమైన మరియు అవసరమైన చర్య అని చెప్పాలి. LPG సబ్సిడీ కారణంగా ఈ కంపెనీలు భారంగా నష్టాలను భరించాల్సి వస్తోంది. గత కొంతకాలంగా, పాపులిస్టిక్ రాజకీయ యోజనల దెబ్బకు కొత్త LPG కనెక్షన్లు అధికంగా ఇవ్వబడుతున్నాయి. అయితే ఇవి తగిన ఆర్థిక ప్రణాళికల వల్ల కాకుండా, రాజకీయ లాభాల కోసమే అమలవుతున్నట్టు అనిపిస్తోంది. దీని ప్రభావం ఆయిల్ కంపెనీల అభివృద్ధిపై తీవ్రంగా పడుతోంది.ఈ సందర్భంలో సబ్సిడీలు నిజంగా లబ్ధిదారులకు ఉపయోగపడుతున్నాయా లేదా అన్నదాన్ని సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఒకవైపు ప్రజలకు ఊరట పేరుతో సబ్సిడీలు ప్రకటించి, మరోవైపు అదే ప్రజలపై ధరలు పెంచి భారం మోపడం మనలో ఎప్పుడో తెలుసుకున్న విధానంగా మారింది. అయితే తాజా నష్టపరిహార నిర్ణయం ద్వారా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు కొంత ఊరట లభించనుంది. తమ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్పై అప్రతిష్ఠభరితమైన జరిమానాలు తగ్గించడం ద్వారా, వారు మరింత సమర్థవంతంగా వ్యాపారం సాగించగలరు. అలాగే, ఈ రంగంలో పారదర్శకత మరియు ఆర్థిక బాధ్యత మరింత పెరిగే అవకాశముంది. ఈ అభిప్రాయాలను నేను 42 సంవత్సరాల నా అనుభవం ఆధారంగా, మరియు భారత LPG డిస్ట్రిబ్యూటర్ల సమాఖ్య అధ్యక్షుడిగా నేనెన్నో భౌతిక అనుభవాలను వీక్షించిన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యక్తీకరిస్తున్నాను. ఈ నిర్ణయం ద్వారా ఈ రంగం మరింత ఆరోగ్యంగా, భవిష్యత్‌దృష్టితో అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉంది.

## తెలంగాణ రాష్ట్రంలో స్మార్ట్ సిటీ మిషన్ గడువు పెంచాలి

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ జులై 31( సాక్ష్యం న్యూస్ ) :

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని స్మార్ట్ సిటీ పనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పెంచాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వన్ని కోరారు. గ్రేటర్ వరంగల్, కరీంనగర్ నగరాల్లో ఇంకా పూర్తి కాకపోయిన పనుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వరంగల్ నగరంలో కొన్ని పనులు పూర్తయ్యేలోపు స్మార్ట్ సిటీ మిషన్ గడువు ముగిసి పోయిందని దీంతో నగర ప్రజలకు మౌలిక



సదుపాయాలు అందడంలేదనన్నారు. ఈ నేపథ్యంలో స్మార్ట్ సిటీ మిషన్ గడువును జూన్ 2026 వరకు పొడిగించాలని అన్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి టోకెన్ సాహు రాతపూర్వక సమాధానంలో వివరాలు వెల్లడించారు. స్మార్ట్ సిటీస్ మిషన్ ఇప్పటికే మార్చి 31, 2025న ముగిసిందని, ఇకపై పొడిగింపు ఉండదని తెలిపారు. ఇంకా మిగిలిన పనులను ప్రతి నగరంలో ఉన్న ప్రత్యేక సంస్థలు ద్వారానే పూర్తి చేయాలని తెలిపారు. ప్రస్తుతానికి గ్రేటర్ వరంగల్లో రూ.1,800 కోట్లలో రూ.1,386 కోట్ల విలువైన 119 పనులు పూర్తయ్యాయి. ఇంకా రూ.415 కోట్లతో 40 పనులు జరుగుతున్నాయి. కరీంనగర్లో రూ.1,094 కోట్లలో రూ.979 కోట్ల విలువైన 49 పనులు పూర్తయ్యాయి. రూ.115 కోట్లతో 12 పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ద్వారా పట్టణ అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలియజేశారు. మిషన్ గడువు పూర్తి అయినప్పటికీ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం నగరాల్లో మిగిలిన పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.

## స్థానిక సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 31 (సాక్ష్యం న్యూస్):
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మరిపెడ మండల నాయకులు బాణాల రాజన్న,



బోడపట్ల రాజశేఖర్ డిమాండ్ చేశారు మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో నెలకొన్నటువంటి స్థానిక సమస్యలను పరిష్కరించాలని మరిపెడ మండల ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి సిపిఎం గుండెపూడి కార్యదర్శి బోడపట్ల రాజశేఖర్ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దత్తత గ్రామమైన గుండెపుడి గ్రామంలో సమస్యలు నెలకొన్నాయని, వీధిలైట్లు మురికి కాలువలు సరిగ్గా పనిచేయడం లేదని గ్రామంలో మూడు మంచినీటి బావులు ఉన్నా కూడా నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు, ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలకు ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిని వాహనదారులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతునరాని, మురికి కాలువలో ఉన్న చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు పెరిగి విష జ్వరాలు పెరిగి ప్రజల అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామంలో తక్షణమే గ్రామ కార్యదర్శిని నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్ బయ్య సురేష్, కందాల రమేష్ ఎల్లయ్య నారాయణ,అలీ శ్రీనివాస్ రెడ్డి గణేష్, సురేషు, రామ్మూర్తి, ఈమన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

## సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కు షాక్

### ముందస్తు బెయిల్ రద్దు చేసిన సుప్రీం
### మూడు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశం

న్యూఢిల్లీ,జూలై31(సాక్ష్యం): ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో సంజయ్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం ఇవాళ తీర్పు వెలువరించింది. ఇకపోతే సంజయ్ కోర్టు ముందు లొంగిపోవడానికి మూడు వారాల సమయం ఇచ్చింది. సంజయ్ కస్టడీ కోసం మేజిస్ట్రేట్ కోర్టులో దర్యాప్తు సంస్థ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని, బెయిల్ కోరుతూ నిందితుడు మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. సంజయ్‌కి ముందస్తు బెయిల్ ఇస్తూ రాష్ట్ర హైకోర్టు 49 పేజీల తీర్పు రాయడంపై గత విచారణ సందర్భంగా ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్ పూర్తి చేసినట్లు- ఉందని వ్యాఖ్యానించింది. నిర్వహించిన ప్రతి సదస్సులో 350 మంది హాజరయ్యారని చూపారు.. ఇదెలా సాధ్యం అని ప్రశ్నించింది. అన్ని సదస్సుల్లో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ లేకుండా ఎలా ఉంటారని విస్మయం వ్యక్తం చేసింది. ముఖ్యమైన పదవుల్లో ఉన్న అధికారులు.. అన్ని చూసుకోవాలి గానీ, ఇష్టానుసారం చేస్తే ఎలా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు ఆన్‌లైన్‌లో జారీచేసేందుకు అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు రూ.59.93 లక్షల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరఫున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ- నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్యాప్ -టె-క్నాలజీస్‌కు ఇచ్చి, రూ.1.19 కోట్లు- చెల్లించారు. సదస్సులు మొత్తం సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించక పోయినా బిల్లుల పేరిట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.2 కోట్ల మేర నష్టం కలిగించారని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి రెండు వేర్వేరు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

## పులిచింతల నుంచి భారీగా వరదనీరురాక

### ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించిన కలెక్టర్
### లంక గ్రామాల వద్ద అధికారుల అప్రమత్తం

విజయవాడ,జూలై31(సాక్ష్యం): పులిచింతల నుంచి వరద నీరు నిలకడగా వస్తోందని.. దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు- పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు. చినలంక, పెద్దలంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి.. వరద ఉధృతి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని.. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటు-లో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు. గురువారం సాయంత్రం నాటికి వరద ఉధృతి మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశమున్నందున కృష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాలువలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని.. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటివాటిని వదలడం చేయొద్దని సూచించారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వరదకు సంబంధించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు, ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించి, క్షేత్రస్థాయిలో సమన్వయ శాఖల బృందాలను అప్రమత్తం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద పరిస్థితిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే జాగ్రత్తగా ఉండాలని, అధికారులు, సిబ్బంది చేసిన సూచనలను పాటించాలని సూచించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

## జగన్ విమర్శలు మానాలి

### బాబు కాదు..నీవే బావిలో దూకాలి
### జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కోటంరెడ్డి

నెల్లూరు,జూలై31(సాక్ష్యం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. అలాంటి సీఎంను అభినందించుకున్నా ఫర్వాలేదు కానీ.. ఆయనను శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. గతంలో హెలికాప్టర్ వద్ద తోపులాట జరిగితే పోలీసుల వైఫల్యం అంటూ ప్రభుత్వంపై నిందలు వేశారని గుర్తు చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో భాగంగా చేసిన వ్యాఖ్యలపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందించారు. గురువారం నెల్లూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అయితే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన సందర్భంగా.. ముందస్తు చర్యలు తీసుకుంటే ఆంక్షలంటున్నారని వైసీపీ నేతల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబును బావిలో దూకాలని వైఎస్ జగన్ అంటున్నారు.. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైఎస్ జగన్ బావిలో దూకాలని పేర్కొన్నారు. జగన్ పర్యటన సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ చెయ్యి విరగొట్టారన్నారు. ప్రభుత్వాసుపత్రి గోడను సైతం కూలగొట్టారని తెలిపారు. నడి రోడ్డుపై ధర్నాలకు దిగారన్నారు. వీరందరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. అలా అయితేనే ఈ తరహా ఘటనలు పునరావృతం కావని ఆయన స్పష్టం చేశారు. వైఎస్ జగన్ వెంట ఉన్న అనుచర గణం వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా కోటంరెడ్డి ఎండగట్టారు. చర్యకు ప్రతి చర్య తప్పకుండా ఉంటు-ందని వారికి సూచించారు. గత ఐదేళ్ల అధికారంలో ఉండి.. అన్ని వ్యవస్థలను నాశనం చేశారంటూ వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. జిల్లాలో వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులకు తాము తప్పకుండా సమాధానం ఇస్తామన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌ను అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడిని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ ప్రశంసించారు. రాష్ట్రానికి సీఎంగా చంద్రబాబు ఉండడం వల్లే.. ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా జీతాలు అందుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబుపై విమర్శలు చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. గత ప్రభుత్వ హయాంలో టీ-డీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో ఎన్నో అడ్డంకులు సృష్టించారని గుర్తు చేశారు. అదే సమయంలో వైఎస్ జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా ఎన్నో నిర్ణయాలు తీసుకుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి వివరించారు. గత ఐదేళ్లలో టీ-డీపీ సీనియర్ల మీద ఏ విధంగా కేసులు పెట్టావో మరిచిపోయావా అంటూ వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. గతంలో అక్క, అన్నా అంటూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల చుట్టు- వైఎస్ జగన్ తిరిగారన్నారు. ఆ తర్వాత వారిపై ప్రసన్నకుమార్ రెడ్డి తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో.. అతడిని వైఎస్ జగన్ వెనకేసుకు వస్తున్నాడన్నారు.
మీకు ఇంగిత జ్ఞానం ఉంటే.. సీఎం చంద్రబాబు నాయుడికి, నెల్లూరు జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వైఎస్ జగన్‌ను డిమాండ్ చేశారు. టీ-డీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై జగన్ మైనింగ్ ఆరోపణలు చేశారన్నారు. ఇదే మైనింగ్ మీ తాత వైఎస్ రాజారెడ్డి సైతం చేశారని ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు గుర్తు చేశారు.

# 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం

### ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సిఎం

అమరావతి,జూలై31(సాక్ష్యం): రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు- రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ఎ÷-లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ఎ÷-లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు- అమరావతిలో బయోడైవర్సిటీ- ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.



# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు

- **వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది**
- **ప్రభుత్వం మారుతోందంటూ సింగపూర్‌కు మెయిల్**
- **మెయిల్ చేసిన మురళీకృష్ణకు వైకాపాతో సంబంధాలు**
- **రాజధాని అమరావతి అభివృద్ధికి సింగపూర్ అంగీకారం**
- **రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు**
- **మీడియాతో మంత్రి నారా లోకేశ్**



అమరావతి,జూలై31(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిపోతుందంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధమున్నట్లు- తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ఎ÷-లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు-కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు- కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు- వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్ ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తు చేశారు. విశాఖను ఐటీ- పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు. టీ-సీఎస్‌కు రూ.99 పైసల చొప్పున భూమి కేటాయించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణం ఉందని విమర్శించారు. దీనిపై నారా లోకేష్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వాతావరణం ఉంటే అసలు జగన్ బయటకు రాగలరా..? అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లేసి కట్టలేదా..? అని గుర్తు చేశారు. భద్రతగా పోలీసులను పెడితే.. పోలీసులను మోహరించారని అంటారని.. పోని పోలీసులను పెట్టకుంటే భద్రత ఇవ్వలేదని పేర్కొంటారన్నారు. సొంత తల్లి, చెల్లి మీద ఎవ్వడైనా కేసులు పెడతారా..? అంటూ వైఎస్ జగన్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా నిలదీశారు. ఆ కేసులో గెలిచానని సంబరాలు చేసుకుంటారా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు పెట్టి సంబరాలు చేసుకునే ఏ-కై-క వ్యక్తి జగన్ మోహన్ రెడ్డే అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి అసలు నాయకుడిగా పని కొస్తాడా..? అంటూ నారా లోకేష్ అనుమానం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ అవుతారా అంటూ విలేకరి అడిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ ఆసక్తికర కామెంట్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ ఆయన వ్యాఖ్యానించారు.

# రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు

- **పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరం**
- **పరామర్శించ డానికి వస్తే తప్పేంటి**
- **ప్రతిపక్ష నేతను చూస్తే బాబుకు భయమెందుకు**
- **ప్రశ్నించేవారి గొంతు నొక్కేస్తున్నారు**
- **జైలులో మాజీమంత్రి కాకాణికి పరామర్శ**
- **మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నివాసంలో భేటీ**
- **మీడియాతో కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు**



నెల్లూరు,జూలై31(సాక్ష్యం): రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తన పార్టీ వాళ్లను పరామర్శించ డానికి వస్తే తప్పేంటని.. పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారు. నెల్లూరులో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు.. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ- కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీ-డీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీ-డీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీ-డీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు.
లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటు-న్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటి-కై-నా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.



## ది కోదాడ కాన్వాసింగ్ గుమస్తాల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**కోదాడ జులై 31 (సాక్ష్యం)** ది కోదాడ కాన్వాసింగ్ గుమస్తాల సంఘం నూతన కమిటీని గురువారం సంఘ సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అనంతు సైదులు, ఉపాధ్యక్షులుగా వెంకట రాజారావు, ప్రధాన కార్యదర్శిగా వేమూరి నరసింహమూర్తి, సహాయ కార్యదర్శి పల్లా నాగరాజు, కోశాధికారిగా కొల్ల సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. విశ్వనాథ పాండు, అమరబోయిన సతీష్, వై సాయి, గట్ల కోటేశ్వరరావు, పిన్నపురెడ్డి వీరారెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటేశ్వరరావు, వెంపటి మధుసూదన్, ఓరుగంటి పురుషోత్తం, చల్ల ప్రకాష్, పర్వతాలు,అలీ భాయ్, రఘు,సాయి, వీరయ్య, గరినే శ్రీధర్, తూనం కృష్ణ,రామినేని శ్రీనివాసరావు, యలమందల నరసయ్య, కనగాల నాగేశ్వరరావు, ఆవుల రామారావు, తోట శ్రీను,పైడిమర్రి వెంకటనారాయణ పాల్గొన్నారు.

## సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి

**– అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి**



**హైదరాబాద్, జులై 31 (సాక్ష్యం న్యూస్) పద్మశాలీలు** రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా ఎదిగేందుకు ప్రయత్నించాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి అన్నారు. గురువారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈటె ప్రభాకర్ ను అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి (హెడ్ క్వార్టర్స్) గా నియమిస్తూ నియామకపు పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతో పాటు అట్టడుగున ఉన్న వారిని ఆదుకోవాలని అన్నారు. ఈటె ప్రభాకర్ పద్మశాలి మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధి సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తనకు జాతీయ కార్యదర్శిగా అవకాశం కల్పించిన అధ్యక్షుడు కందగట్ల స్వామికి, సహకరించిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో పద్మశాలీలను చైతన్యవంతులను చేయడానికి అవసరమైన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఈటె ప్రభాకర్ తెలిపారు.

## సీతారాం తండాలో ఘనంగా తీజ్ వేడుకలు



**జులై 31 (సాక్ష్యం న్యూస్) శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాంతాండాలో గిరిజన (,బంజారా) సోదరీమణులు ఎంతో భక్తి శ్రద్ధలతో 9 రోజులు తీజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా చివరి రోజున సాంప్రదాయ నృత్యాలు చేస్తూ తీజ్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, శివంపేట మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మరియు మన్నే శ్రీనివాస్, మహేష్, రవి ,వెంకటేష్ దడిగ నరేష్, శివ ప్రసాద్ గౌడ్, పవన్, మరియు గిరిజన సోదర సోదరీమణులు తదితరులు తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు.

## సరైన సమయంలో వైద్యం అందకా పశువులు మృత్యువాత

**సమయపాలన పాటించని పశు వైద్యురాలు**





**జులై 31 (సాక్ష్యం న్యూస్) శివంపేట.** పశు వైద్యాధికారి సమయపాలన పాటించకపోవడంతో సరైన సమయంలో వైద్యం అందక మూగజీవాలు మృతి చెందడంతో ఆర్థికంగా నష్టపోతున్నామని పాడి రైతులు గురువారం మండల కేంద్రమైన శివ్వంపేట పశు వైద్య కేంద్రం ఎదుట ఆందోళన చేశారు. పశు వైద్యాధికారికి సంధ్యారాణి 9 గంటలకు రావలిసి ఉంటే 10.30 నిమిషాలకు రావడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ డాక్టరమ్మ సమయానికి రావడం లేదన్నారు. పశువులకు, మేకలు, గొర్ల కు సంబంధించి వ్యాక్సిన్ కానీ, ట్రీట్మెంట్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారంలో రెండు రోజులు మాత్రమే వస్తుంది అని అన్నారు. కాగా ఇదే విషయం పై డాక్టర్ సంధ్యారాణిని అడిగితే ఇష్టానుసారంగా మాట్లాడుతుందని రైతులు తెలిపారు. గత పది రోజుల కిందట వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సమయానికి వైద్య సేవలు అందక రైతు ముద్దగళ్ళ లక్ష్మయ్య , బిమ్లతండ గ్రామపంచాయతీ పరిధిలోని థౌర్య తండాలో జరుపుల భీమా యొక్క బర్రెలు మృతి చెందిందని రైతులు వాపోయారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి డాక్టర్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఆందోళన కార్యక్రమంలో రైతులు దడువాయి అశోక్, ఆంజనేయులు, రామగౌడ్, ముద్దగాళ్ల భిక్షపతి, చాకలి రమేష్, నరేష్ బాలేష్, బొట్టు శ్రీనివాస్, ముద్దగాళ్ల బాలేష్, ముయ్యడీ బాలేష్, సందీప్, తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతపై తార్నాక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు బేగంపేట టీటీఐ పోలీసుల అవగాహన





**సికింద్రాబాద్, జులై 31 (సాక్ష్యం న్యూస్)** ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులు అవగాహణ కలిగి వుండాలని బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, నిరక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రాణాలు పోగొట్టుకుట్టుకోవద్దని బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ సూచించారు. యువత విద్యార్థులు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్ ఇతర ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల ఆశోక్ తార్నాకలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు,నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా నాగుల ఆకోక్ ఇన్స్పెక్టర్ టిటిఐ బేగంపేట మాట్లాడుతూ రోడ్లు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్లు, ఫుట్ ఓవర్ బిడ్జిలను ఉపయోగించాలన్నారు. విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు ఎల్లప్పుడూ తల్లిదండ్రులు లేదా ఇతర పెద్దల సహాయం తీసుకోవాలన్నారు. నడవడానికి ఎల్లప్పుడూ ఫుట్పాత్ ను ఉపయోగించాలని, పిల్లలు, తల్లిదండ్రులకు ఇతర పెద్దలకు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. బస్సు, ఆటో, కారు ఎక్కేటప్పుడు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, బాగా చదువుకుని తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలన్నారు. ఆనంతరం చిలుకలగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అందరు రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సుమారు 200 మంది విద్యార్థులు, ప్రిన్సిపాల్ ప్రశాంతి, బేగంపేట టిటిఐ సిబ్బంది ఆయాన్ కృష్ణ పాల్గొన్నారు.

## దుగ్గొండి కస్తూరిబా స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్ జులై31 (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం కేజీబీవీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ హెల్త్ క్యాంప్ లో బ్లడ్ గ్రూప్, షుగర్ థైరాయిడ్, కళ్ళ పరీక్షలు, ఎనిమియా, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను నిర్వహించి హెల్త్ కార్డులో ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క కార్డు లో వివరాలు నమోదు చేసి ఈ క్యాంపు లను తరచుగా నిర్వహించడం జరుగుతుందని, పిల్లల ఆరోగ్య పరిస్థితులను బట్టి వారికి మందులు మరియు ఆహార అందించుటకు టీచర్లు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.పరీక్షించిన అనంతరం విద్యార్థులకు కిషోర రక్ష ఆరోగ్య కార్డు లను కలెక్టర్ అందజేశారు.అనంతరం కేజీబీలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలించారు.కుళ్ళిపోయిన కూరగాయలను చూసి జిల్లా కలెక్టర్ వంట మనుషులపై ఆగ్రహం వ్యక్తం చేసి వారిని మార్చాల్సిందిగా హెడ్మాస్టర్ కు సూచించారు. స్టోర్,కిచెన్ రూమ్ ను పరిశీలించి శుభ్రంగా ఉండేలా తరచూ క్లీన్ చేయాలని ఈగలు దోమలు రాకుండా పెనాయిల్ వేసి శుభ్రం చేయాలని, వర్షాకాలం శుభ్రత పాటించాలని లేదంటే పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. పిల్లలతో కలిసి భోజనం చేసి పిల్లలకు ఎక్కువ ఉప్పు, కారం పులుపు తగ్గించాలని సూచించారు. కస్తూరిబా స్కూల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించి అందులో స్లీపింగ్ బెడ్స్ గురించి ఇద్దరు విద్యార్థులు కంప్లైంట్ బాక్స్ లో వేయడం జరిగిందని అందుకు తగిన ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నం చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం కస్తూరిబా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా సూచిస్తూ జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తాసిల్దార్ రాజేశ్వర్ రావు, కేజీబీవీ హై స్కూల్ హెడ్మాస్టర్ మంజుల ఎంపీడీవో అరుంధతి, డాక్టర్స్, నర్సులు, ఎఎన్ఎమ్స్ లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు డ్యూటీ మీట్‌లు దోహదం

**– తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష బిస్త్**




**హనుమకొండ , జూలై 31 (సాక్ష్యం న్యూస్) :** పోలీస్ అధికారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకుగా పోలీస్ డ్యూటీ మీట్‌లు ఎంతగానో దోహదపడుతాయని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ .అభిలాష్ బిస్త్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో పి.టి.సి మామునూర్ వేదికగా ఎర్పాటు రెండవ తెలంగా పోలీస్ డ్యూటీ మీట్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష్ బిస్త్, అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ ఈ డ్యూటీ మీట్‌ను ప్రారంభించారు. గురువారం నుండి మూడు రోజుల పాటు జరగన్న ఈ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్రంలో ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సిఐడి ఇంతెలిజెన్స్,యాంటీ నార్కోటిక్ బ్యూరో,సైబర్ సెక్యూరిటీ వింగ్, జి.ఆర్.పి, ఐటీఅండ్‌టి, అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు నాలుగు వందలకుపైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్,కంప్యూటర్,డాగ్ స్క్వాడ్, ప్రొపెషనల్ ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా ఈ పోటీల్లో పాల్గోన్న పోలీస్ అధికారులు నిర్వహించిన అనంతరం క్రీడాలో ముఖ్య అతిధి చేతుల మీదుగా డ్యూటీ మీట్ జెండాను ఎగురు వేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో ఈ పోటీల్లో పాల్గోన్న అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేస్తూ దేశంలో నేర దర్యాప్తుతో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో నిలువడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. మీరందరు కష్టపడి పని చేయడం ద్వారా మనకు ఈ కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయని, అలాగే జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్‌లో చక్కటి ప్రతిభ కనబరి అన్ని విభాగాల్లో పతకాలను సాధిస్తారని ఆశిస్తూన్నానని చెప్పారు. మీరందరు కఠినంగా సాధన చేస్తే తప్పక విజయం సాధిస్తారని తెలిపారు. అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాతూ వరంగల్‌లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండవ సారని, గతంలో 2008 ఇక్కడ డ్యూటీ నిర్వహించడం జరిగిందని, ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తోలి రాష్ట్ర పోలీస్‌గా తెలంగాణ ఘనత సాధించిందని, ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతి కృషి చేయాలని తెలిపారు. అంతకు ముందు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై వివరించారు. ఈ కార్యక్రమములో సిఐడి డీఐజీ నారాయణ నాయక్, ఏస్పీ రాంరెడ్డి, డిసిపిలు అంకిత్‌కుమార్, షేఖ్ సలీమా, రాజమహేంద్రనాయక్, పిటిసి ప్రిన్సిపాల్ పూజ, కమాండెట్లు రాంకుమార్, రామకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## షెడ్యూలు ప్రకారం క్షేత్రస్థాయిలో వైద్య కార్యక్రమాలు కొనసాగించాలి

**– విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి ఏఐ, డిజిటల్ తరగతులు నిర్వహించాలి**

**– కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**







**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జులై 31 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు వివరాలను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వే, నివేదికల రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సెంటర్ పరిధిలోని సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఆరోగ్య సర్వే నిర్వహించి, వారి యొక్క వివరాలను సేకరించాలని అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను నిర్వహించాలని సీజన్కు అనుగుణంగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి ప్రతికూల పరిస్థితులు నైనా ఎదుర్కోవడానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాల రిజిస్టర్ ను తనిఖీ చేసి చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడారు, ప్రభుత్వం పేదలకు, ప్రతి ఒక్కరికి వైద్యం అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని,జిల్లాలో కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాలను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని సూచించారు, అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించి నివేదికలను కోరడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి మంచి ఆహారాన్ని అందించాలని సూచించారు, హాస్పిటల్, పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని, సూచించారు,పిల్లల యొక్క మేధస్సును వెలికి తీయడం కోసం ఎఇ, డిజిటల్ క్లాసులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు, ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు, కలెక్టర్ వెంట స్థానిక వైద్య అధికారి డాక్టర్ సాగర్, జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఉసిరిక పల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**మండల మాజీ ప్రజా ప్రతినిధులు**





**శివంపేట. జులై 31 (సాక్ష్యం న్యూస్)** శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లిలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమానత్వం, సౌభాతృత్వం, అందరికి సమాన హక్కులు ఉండాలని రాజ్యాంగాన్ని రచించిన, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత,మహనీయుడు, బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తన చేతులమీదుగా ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఉసిరికపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు తూము కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ భోదించు, సమీకరించు, సాధించు అనే నినాదంతో, చదువులతోనే సమాజంలో మార్పు తీసుకురావొచ్చనే గొప్ప సంకల్పంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి,30 డిగ్రీ పట్టాలను అందుకుని, దేశానికి కావలసిన పరిపాలన, ప్రజల హక్కులు, విధులను కలిపి ఒక రాజ్యాంగంగా మలిచి నేడు పేద ప్రజలకు సైతం ప్రభుత్వ ఫలాలు, రాజ్యాంగం ద్వారా పదవులు అందేలా చేసిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచంలోనే ఊరురా ఎక్కువ విగ్రహాలను కలిగిన గొప్ప మేధావి డాక్టర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. మారుమూల గ్రామంలో కూడ మహనీయుడు అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయడం పట్ల ఉసిరికపల్లి అంబేద్కర్ సంఘం సభ్యులను,అందుకు సహకరించిన దాతలను అభినందిస్తున్నానని ఆమె అన్నారు. గ్రామస్థులు విన్నపం మేరకు కొట్టాల రైస్ మిల్ నుండి గ్రామంలోకి బీటి రోడ్డు మంజూరుకు నిధులు చేయిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్,అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు కిషన్, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ అజీజ్, తూము కృష్ణారావు, మాజీ సర్పంచ్ బాబురావు, ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి శ్యామ్ రావు, సిలువేరీ వీరేశం, ఆంజనేయులు,సురేందర్ రెడ్డి, జయంత్, నీరుడి కృష్ణ, సుధాకర్, బాలేష్, అశోక్ సాదుల,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దిక్కులేని హీనస్థితిలో ఎర్రగొండపాలెం బీసీ బాలురు వసతి గృహం..?

- చీకటి పడితే..విద్యార్థుల అవస్థలు..వర్ణనాతీతం..?
- నేరుగా పాఠశాలలోనే బయోమెట్రిక్ కోసం ప్రత్యేకంగా ఓ సిబ్బంది కేటాయింపు..?
- మరుగుదొడ్లు పనిచేయక..స్మశానాల గడ్డ పై నిత్యం కాలకృత్యాలు..?
- డివిజన్ స్థాయి అధికారి పర్యవేక్షణతో ఆవగింజంతైన మార్పు రాలే..?
- హాజరులో విద్యార్థుల సంఖ్య గణం..వాస్తవ పరిశీలనలో సగం..?




**ఎర్రగొండపాలెం జులై 31 (సాక్ష్యం న్యూస్)** ప్రకాశంజిల్లా పరిధిలోని ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో గల వెనకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహం అనునది నిత్యం విద్యార్థులు దిక్కులేని హీనస్థితిలో చిక్కుకుపోయినట్లుంది.ఈ యొక్క బీసీ బాలురు వసతి గృహంలో రెగ్యులర్ గా వార్డెన్ నియామకం జరిగినప్పటికీ సక్రమంగా తన విధులను నిర్వర్తించడం లేదన్న ఆరోపణలు కూడా బలంగానే వినిపిస్తున్నాయి." మూలిగే నక్క మీద.. తాటికాయ పడ్డ " సామెత వల్లే ఈ వార్డనుకు క్షేత్రస్థాయి అధికారులు మరొక్క మండలం వసతి గృహానికి ఇన్చార్జిగా కేటాయించడం పట్ల సామాజిక మేధావుల్లో సర్వత్ర విమర్శలు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా ఎర్రగొండపాలెం బీసీ బాలురు వసతి గృహంలో విద్యార్థులకు చీకటి పడితే..కాల కృత్యాలకు స్మశాన గడ్డల పై నడుచుకుంటూ కొంత దూరం వెళ్లలేక..అలానే తెల్లవారేసరికి బిగ పట్టుకోవడం వంటి విషయాలు ఎన్నోసార్లు జరిగినట్లుగా విద్యార్థులు గతంలో కూడా " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " జిల్లా అధ్యక్షులు " షేక్ మగ్బూల్ భాష " పర్యవేక్షణ సమయంలో తెలపడం జరిగింది కూడా. ఈ విషయాల పై గడిచిన కొన్ని రోజులుగా పలు పత్రికలలో వార్తలు ప్రచురితమవ్వడంతో స్పందించిన డివిజన్ స్థాయి అధికారి పర్యవేక్షించడంతో .. వసతి గృహంలోని విద్యార్థులకు కొండంత ఆశ వచ్చినట్లయింది.అయినప్పటికీ రోజులు గడుస్తున్నాయి తప్ప..మౌలిక సదుపాయాల కల్పనలో ఆవగింజంతైన మార్పు కూడా రాకపోవడంతో విద్యార్థుల లేత మనస్సులు తీవ్ర ఆవేదనకు లోనైనాయి.నిత్యం ఈ వసతి గృహం కార్యాలయం హాజరు పట్టికలో ఉన్నటువంటి విద్యార్థుల పేర్లు ఘనంగా ఉన్నప్పటికీ..వీరిలో కొందరి కోసం నేరుగా పాఠశాలలోనే బయోమెట్రిక్ కోసం ప్రత్యేకంగా ఓ సిబ్బంది కేటాయింపుతో ఈ యొక్క వార్డెన్ అతి తెలివితో జిల్లా క్షేత్రస్థాయి అధికారులను సైతం ప్రక్కదోవ పట్టిస్తుండడం జరుగుతుందన్న విమర్శలు కూడా లేకపోలేదు.ఇప్పటికైనా ఎర్రగొండపాలెం బీసీ బాలురు వసతిగృహం పై సమగ్ర దర్యాప్తు చేసి సంబంధిత విధి నిర్వహణ నిర్లక్ష్య సిబ్బంది పై రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిన తరగతుల సంక్షేమం శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలంటూ " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " జిల్లా అధ్యక్షులు " షేక్ మగ్బూల్ భాష " డిమాండ్ చేశారు.

# దేశంకోసం ప్రాణాలర్పించిన గొప్ప వీరుడు కెప్టెన్ వీర రాజరెడ్డి పలువురు రాజకీయ నాయకులు



**సికింద్రాబాద్, జులై 31 (సాక్ష్యం న్యూస్)** దేశంకోసం ప్రాణాలర్పించిన గొప్ప వీరుడు కెప్టెన్ వీర రాజురెడ్డి అని పలువురు రాజకీయ నాయకులు పేర్కొన్నారు. కెప్టెన్ వీర రాజురెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని గురువారం హబ్సిగూడ స్ట్రీట్ నెం. 8లో ఉన్న వీర రాజా రెడ్డి విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి మనంగా నివాళులర్పించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ రావు, బేతి సుభాష్ రెడ్డితో పాటు వీర రాజారెడ్డి బావ మురళీధర్ రెడ్డి, సోదరి సుచిత్రా రెడ్డి, సోదరుడు ప్రశాంత్ రెడ్డి, యాదవ రెడ్డితో పాటు పలువురు పాల్గొని ఆయన విగ్రహానికి ఘననివాళులర్పించారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గీత దయాకర్ కూతురి వివాహానికి హాజరైన పలువురు ప్రముఖులు





**సికింద్రాబాద్, జులై 31 (సాక్ష్యం న్యూస్)** సికింద్రాబాద్ శాంతినగర్ కు చెందిన బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు గీతా దయాకర్ కూతురు మౌనికరావు వివాహా%శీ% నాగోల్ లోని పి.బి.ఆర్ కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, గన్నవరం ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు, చైర్మన్ల తోపాటు స్థానిక నాయకులు సుక్కగణేష్ ముదిరాజ్, నల్ల రాధాకృష్ణ, సిహెచ్ సునీల్ ముదిరాజ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నాచారం మెయిన్ రోడ్‌లో యూకే సినీ ప్లెక్స్‌ను ప్రారంభించిన నిర్మాత దిల్ రాజు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**సికింద్రాబాద్, జులై 31 (సాక్ష్యం న్యూస్)** నాచారం ప్రధాన రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యూకే సినీ ఫ్లెక్స్ సాయంత్రం లాంఛనంగా ప్రారంభమైంది. సినీ నిర్మాత దిల్ రాజు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి స్థానిక టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ నిర్వాహకులు శుభకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ కు కొత్త సినిమా ప్రపంచం యూకే సినీప్లెక్స్ నాచారంఅన్నారు. అత్యంత విలాసవంతమైన అనుభవం. వినోదానికి నూతన శిఖరం అని వారు తెలిపారు. నగరంలో వినోదానికి సంబంధించిన దృశ్యం మరో మెట్టు పైకి వెళుతోంది నాచారం హృదయంలో నూతనంగా ప్రారంభమవుతున్న సినీప్లెక్స్, ఒక విలాసవంతమైన 4–స్క్రీన్ మల్టిప్లెక్స్.ఇది కేవలం సినిమా థియేటర్ మాత్రమే కాదు ఇది ఓ అనుభూతి. అత్యాధునిక సాంకేతికతతో పాటు, అత్యుత్తమ సౌకర్యాలు కలిగిన ఈ సినీప్లెక్స్ సినిమా ప్రేమికులకు, కుటుంబాలకు ప్రీమియం అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది అని మృదువైన సీటింగ్, ప్రీమియం రీక్లైనర్లు, సౌకర్యవంతమైన సోఫాలు, సౌండ్, లేజర్ ప్రొజెక్షన్ మరియు సిల్వర్ స్క్రీన్లు ప్రతి అంశం ప్రేక్షకులను ఒక సినిమాటిక్ ప్రపంచంలోకి తీసుకెళ్లేలా రూపొందించబడింది. దీనితో పాటు, లైవ్ కౌంటర్లు, పిజ్జాలు, శాండ్విచ్లు, డెజర్టు వంటి రుచికరమైన ఫుడ్ అండ్ బివరేజెస్ కూడా అందుబాటులో ఉన్నాయి అని వారు తెలిపారు. సినీప్లెక్స్ నాచారం లో ఆగస్టు 31 నుండి ప్రజలకు అందుబాటులోకి రానుంది వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, విద్యా స్రవంతి, సోమయాజులు తో పాటు బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### టీపీసీసీ సీనియర్ నాయకులు ఉప్పల

# సంతోష్ కుమార్ గుప్తా ఘనంగా జన్మదిన వేడుకలు



**శివంపేట. జులై 31 (సాక్ష్యం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టిపిసిసి సీనియర్ నాయకులు, శివంపేట మండలప్రముఖ వ్యాపారవేత, ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా జన్మదిన సందర్భంగా మండల, జిల్లా, రాష్ట్ర ప్రజా ప్రతినిధులు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని కోరుకుంటున్నాము అని అన్నారు.

### లాలాగూడ ఇన్స్పెక్టర్ రఘు

# బాబుకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారిలు




**సికింద్రాబాద్, జులై 31 (సాక్ష్యం న్యూస్)** రాఖీ పండుగ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సిస్టర్లు గురువారం లాలాగూడ ఇన్స్పెక్టర్ రఘుబాబు,డి ఐ రామకృష్ణ,ఎస్ఐలకు తోటి సిబ్బందికి రాఖీలు కట్టి స్వీట్లు పంపిణీ చేశారు.

# విజయపురి కాలనీలో కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించిన లాలాగూడ పోలీసులు



**సికింద్రాబాద్, జులై 31 (సాక్ష్యం న్యూస్)** లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తార్నాక విజయపురి కాలనీలో గురువారం లాలాగూడ ఎస్సై అమర్ సింగ్ ఇతర పోలీస్ సిబ్బంది కలిసి కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు మారక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా 100 డైల్ ,సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన, సిసిటివి కెమెరాల ప్రాముఖ్యత, మహిళా భద్రత, నేరాలకు సంబంధించిన అంశాలపై విజయపురి కాలనీలో పివి1 సిబ్బంది, బిసి1 అండ్ 2 సిబ్బందితో కలిసి ఎస్ఐ అమర్ సింగ్ కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు.

### బీసీ రిజర్వేషన్లకై డిల్లీలో

# తెలంగాణ భవన్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

– బీసీఎస్ఎఫ్ (బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్)



**సికింద్రాబాద్, జులై 31 (సాక్ష్యం న్యూస్)** హలో బీసీబిచలో డిల్లీ కార్యక్రమంలో భాగంగా బీసీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిల్లీలోని తెలంగాణ భవన్ అంబెడ్కర్ విగ్రహం వద్ద విద్యార్థి సంఘాల నాయకులు నిరసన చేపట్టారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపిన విద్య,ఉద్యోగ మరియు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లుని ఈ వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ సవరణ ద్వారా 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ రక్షణ కల్పించాలని నిరసనలో వ్యక్తం చేశారు.చట్టసభల్లో 33 శాతం మహిళలకు కల్పిస్తున్న రిజర్వేషన్లలో బీసీ మహిళా కోటా ఏర్పాటు చేయాలన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో బీసీఎస్ఎఫ్ అధ్యక్షులు కొమ్మబోయిన సైదులు యాదవ్ బీసీ సంఘము కన్వీనర్ వీరబోయిన లింగం యాదవ్,టిఎస్పి అధ్యక్షులు బారి అశోక్ కుమార్,,విజెఎస్ ఓ యు అధ్యక్షులు కదారి రమేష్, సురేష్, గణేష్,వెంబడి అభి,శంకర్, సురేష్, గణేష్, పైడి, మహేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు కలెక్టర్

- అధికారులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ బి, యం సంతోష్ కుమార్
- విద్యార్థులు రోడ్డెక్కిన విషయం తెలుసుకున్న కలెక్టర్
- హాస్టల్‌ను సందర్శించి అక్కడ ఉన్నటువంటి పరిస్థితులు తెలుసుకున్న కలెక్టర్







**అలంపూర్ డివిజన్ జులై 31 (సాక్ష్యం న్యూస్)**విద్యార్థులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు అంటున్న గద్వాల జిల్లా కలెక్టర్ బి,ఎం,సంతోష్ కుమార్ అలంపూర్ చౌరస్తాలో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ విద్యార్థులు హాస్టల్లో సరైనటువంటి వసతులు లేకపోవడంతో బుధవారం విద్యార్థులంతా రోడ్డు ఎక్కడం జరిగింది.అట్టి విషయము తెలుసుకున్న జిల్లా కలెక్టర్ గురువారం ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతులపై రోడ్డెక్కి ఆందోళనకు దిగిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ పాఠశాలను స్వయంగా సందర్శించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను విని,పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేందుకు అధికారులను ఆదేశించారు.విద్యార్థులపై నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి ఆ సమస్యకు కారణమైన ఇద్దరు అధికారులను గురుకుల పాఠశాల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు చేశారు.ఇలాగే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఇదే పరిస్థితి మిగతా వాళ్లకు కఠినమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ వార్నింగ్ ఇవ్వడం జరిగింది.

# కూల్చివేసిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని ప్రభుత్వం పునర్నిర్మించాలి

- జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సీనియర్ నాయకులు, వనపర్తి కో–ఆర్డినేటర్ ముకుంద నాయుడు




**పెబ్బేరు జులై 31 (సాక్ష్యం న్యూస్)** బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో రెవెన్యూ అధికారులు కూల్చివేసిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని ప్రభుత్వం పునర్నిర్మించాలి, ఆలయానికి ఇంకా స్థలం కూడా ఇస్తే బాగుంటుంది అని జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సీనియర్ నాయకులు వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు తెలిపారు. అందులో భాగంగానే మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్ గారు రాష్ట్ర ముఖ్య నాయకులతో కలిసి జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు కూల్చి వేసిన అమ్మవారి ఆలయాన్ని సందర్శించారని తెలిపారు. కచ్చితంగా నిర్మాణం జరిగే వరకు తెలంగాణ జనసేన నాయకత్వం పోరాడుతుందని అమ్మవారి ఆలయ పునర్నిర్మానం కోసం హిందూ సంఘాల నాయకులు, హిందువులు కదిలి రావాలని మన దేశం భిన్నత్వంలో ఏకత్వం అంటారు అందరూ సమానం అంటారు కానీ దేశంలోని హిందువుల మీద హిందూ ఆలయాల మీద దాడులు జరుగుతున్నాయని, మనుషులు అందరూ ఈ సృష్టిలో సమానమని అన్ని మతాల వారిని గౌరవించుకోవాలని చెప్పిన హిందూ మతంపై సనాతన ధర్మం పరిరక్షణ గురించి పార్టీ మాట్లాడితే దీనిపై మత రాజకీయం అంటూ మూరు□లు పిచ్చి వాదనలు కూడా చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం నుండి పూజలు అందుకుంటున్న అమ్మవారి ఆలయాన్ని నిర్దాక్షణంగా కూల్చివేయడం, అమ్మవారి విగ్రహాన్ని ఎవరికీ కనిపించకుండా దాచిపెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నాయకుని ఆదేశాల మేరకు ఈ విషయంలో ముందుకు వెళ్తామని తెలిపారు. తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని, న్యాయపరమైన పోరాటంతోనే తాము ముందుకు సాగుతామన్నారు. ఆలయ నిర్మాణానికి జనసేన సహకారం ఉంటుందని పేర్కొన్నారు.

### బాల బ్రహ్మేశ్వర స్వామిని

# దర్శించుకున్న సంపత్ కుమార్ మహాలక్ష్మి

– శ్రావణమాసం సందర్భంగా రైతులంతా సస్యశ్యామలంతో ఉండాలని ప్రత్యేక పూజ సంపత్ కుమార్





**అలంపూర్ డివిజన్ జులై 31 (సాక్ష్యం న్యూస్)** జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సతీమణి మహాలక్ష్మి,శ్రావణమాసం శుభ సందర్భంగా అలంపూర్ నియోజక వర్గ రైతులు పాడి పంటలతో అభివృద్ధి చెందాలని,ఈ ప్రాంతం అంతా సస్యశ్యామలం అవ్వాలని బాల బ్రహ్మేశ్వర స్వామి,జోగులాంబ సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి ఆశీర్వదము పొందటం జరిగింది.

# విగ్రహాల ధ్వంసానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సైకు వినతిపత్రం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 31 (సాక్ష్యం న్యూస్)** నారాయణపేట పట్టణంలో గణేష్ విగ్రహాలను తయారు చేస్తున్న చోటే కొందరు హిందూధర్మ విద్వేషులు ధ్వంసం చేయడం జరిగింది. గణేష్ ఉత్సవాలు సమీపిస్తున్న సమయంలో మతకలాలు సృష్టించడం కోసం హిందూ ధర్మంపై ద్వేషంతో గణేష్ విగ్రహాలపై రాళ్లు విసరడం,విగ్రహాలను ధ్వంసం చేయడం ప్రతి సంవత్సరం జరుగుతుంది. గత సంవత్సరం మఖ్తల్ లో ఈ సంవత్సరం నారాయణపేటలో జరిగింది కావున దయచేసి అట్టి విద్రోహులను తక్షణమే గుర్తించి శిక్షించగలరని, మళ్లీ ఇలాంటివి జరిగితే చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మఖ్తల్ ఎస్సై రేవతికి విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కే సత్యనారాయణ గౌడ్, పట్టణ గౌరవ అధ్యక్షులు తోక హనుమంతు,కార్యదర్శి మల్లికార్జున్, బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా సాహ సంయోజక్ భీమేష్, ప్రఖండ సంయోజాక్ రాహుల్, మూర్తి, రామాంజనేయులు, నాగరాజు, రాము, అక్షయ్, శివ, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.



# ఇంగ్లాండ్ కోరుకున్నట్లుగా సీమర్స్ ఫ్రెండ్లీ వికెట్?

ఇంగ్లాండ్ పర్యటనలో అసలైన సవాలు ద ఓవల్ టెస్టులో ఎదురు కానుందా..? ఈ ప్రశ్నలకు సమాధానం ఔననే తెలుస్తోంది. ఇప్పటివరకు ఎవరూ ఊహించని విధంగా తొలి నాలుగు టెస్టులలో దాదాపు బ్యాటింగ్ కు అనుకూలించిన పిచ్ లనే రూపొందించిన ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు.. తొలి సారిగా సీమర్లకు అనుకూలించే వికెట్ ను రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా లండన్ లోని ద ఓవల్ మైదానంలో పచ్చికతో నిండి ఉంది. మ్యాచ్ ముందు వరకు ఈ పచ్చికను తొలగించే అవకాశం లేనట్లు తెలుస్తోంది. దీంతో ఈ మ్యాచ్ సీమర్లకు అనుకూలించే అవకాశముంది. ఈక్రమంలోనే ఇంగ్లాండ్ స్పెషలిస్టు స్పిన్నర్ లేకుండానే తుదిజట్టును ప్రకటించింది. ఇప్పుడు భారత ప్లేయింగ్ లెవన్ ఏ విధంగా ఉండబోతోందో అని ప్రశ్నలు వేధిస్తున్నాయి. ఇక ఈ సిరీస్ లో తాము కోరుకున్నట్లుగా సీమర్స్ ఫ్రెండ్లీ వికెట్ లభించబోతోందని ఇంగ్లాండ్ రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. అయితే గాయం కారణంగా తను ఈ టెస్టులో ఆడటం లేదు. అలాగే జట్టులో నాలుగు మార్పులను కూడా చేశారు. స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, లియామ్ డాసన్, బ్రైడెన్ కార్స్ స్థానాల్లో జాకబ్ బెతెల్, జోష్ టంగ్, జామీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్ లను జట్టులోకి తీసుకున్నారు. ఈక్రమంలో స్పెషలిస్టు స్పిన్నర్ లేకుండానే బరిలోకి దిగుతోంది. జో రూట్, బెతెల్ స్పిన్నర్ బాధ్యతలను మోస్తారు. ఇక ఈ టెస్టులో భాగంగా ఆగస్టు 1న మాజీ క్రికెటర్ గ్రాహం థోర్ప్ కు నివాళీ అర్పించనున్నట్లు ఈసీబీ తెలిపింది. గతేడాది ఆగస్టు 4న డిప్రెషన్, యాంగ్జైటీ తదితర అనారోగ్యంతో తను ఆత్మహత్య చేసుకున్నాడు. 1993-2000 వరకు తన కెరీర్ సాగగా ఓవరాల్ గా 100 టెస్టులు ఆడాడు. ఇందులో 6,744 పరుగులు, 16 సెంచరీలు చేశాడు. అలాగే వన్డేల్లో 2380 పరుగులు, 21 ఫిఫ్టీలు నమోదు చేశాడు. ఇక వికెట్ సీమర్లకు అనుకూలిస్తుండటంతో భారత్ కూడా స్పెషలిస్టు స్పిన్నర్ లేకుండానే ఆడబోతోంది. నిజానికి తొలి నాలుగు టెస్టుల్లో టీమిండియా స్పిన్ ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ లతోనే ఆడింది. ఇందులో జడేజా నాలుగు టెస్టులు ఆడగా, సుందర్ 3 టెస్టులు ఆడాడు. జట్టులో ఏకైక స్పెషలిస్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ బెంచ్ కే పరిమితమయ్యాడు. ఈ మ్యాచ్ లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆడకుంటే అర్షదీప్ సింగ్ అరంగేట్రం చేయడం ఖాయంగా మారింది. అన్షుల్ కాంబోజ్ స్థానంలో ఆకాశ్ దీప్ ఆడుతుండగా, మహ్మద్ సిరాజ్ బరిలోకి దిగే అవకాశముంది. సీమర్లకు అవకాశం ఉండటంతో శార్దూల్ ఠాకూర్ కు మరో చాన్స్ లభించవచ్చు. గత మ్యాచ్ లో తన బౌలింగ్ లో విఫలమైనా, బ్యాటింగ్ లో రాణించాడు. ఏదైమనా టీమిండియా ఫైనల్ లెవన్ షరామాములుగానే టాస్ తర్వాత తెలుస్తుంది. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

# పంత్ రికవర్ కావడానికి కనీసం 6 వారాల సమయం పట్టొచ్చు

పంత్ రీహ్యాబిలిటేషన్ ప్రాసెస్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. 'నేను కోలుకోవాలని అభిమానుల నుంచి వస్తున్న విషెస్‌లు, వారు చూపిస్తున్న ప్రేమను అభినందిస్తున్నా. మీ దీవెనలే నాకు కొండంత బలాన్ని అందించి, నాలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. క్రమంగా నా కాలి గాయాన్ని నయం చేసుకునే పనిలో పడ్డాను. ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాగానే రీహ్యాబిలిటేషన్ మొదలు పెడతాను. ఓపికగా ఉంటూ



రొటీన్‌లను పాలో అవుతూ గాయం నుంచి కోలుకోవడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. దేశానికి ఆడటమనేది నా జీవితంలోనే గర్వకారణమైన సందర్భం. నేనెంతో ప్రేమించే ఆటను ఆడేందుకు వేచిచూడలేకపో తున్నాను' అని పంత్ నోట్ షేర్ చేశాడు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ స్టార్ట్ కానుంది. అప్పటి వరకు ఫిట్‌నెస్ సాధించాలనే పట్టుదలతో పంత్ ఉన్నాడు. అతడు రికవర్ కావడానికి నెలన్నర సమయం పట్టినా, ఆలోగా కోలుకుంటే టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అందులోనూ ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల్లో తన పవర్ చూపించాలనే పట్టుదల మీద పంత్ ఉన్నాడు. అయితే, ప్రస్తుత టీ20 జట్టులో పంత్ ఉండట్లేదు. అతడి ప్లేస్‌లో సంజు శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కానీ సంజూ పెద్దగా సక్సెస్ అవ్వట్లేదు. దీంతో పంత్ తిరిగి టీ20 స్క్వాడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. పంత్ సంకల్పం గురించి కొత్తగా చెప్పడానికి ఏం లేదు. ఘోర ప్రమాదం నుంచి బయటపడి ఊహించని విధంగా రీఎంట్రీ ఇచ్చాడు. ఏ ఫార్మాట్‌లో ఆడినా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో 37 పరుగుల వద్ద రివర్స్ స్వీప్ ఆడబోయి కాలికి గాయం చేసుకున్నాడు. గాయం పెద్దదైనా రెండో రోజు టీమ్ అవసరాల కోసం కుంటుకుంటూనే క్రీజులోకి వచ్చాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి టీమిండియా స్కోర్ బోర్డ్‌ని 350 పరుగులు దాటించాడు. ఈ టెస్టుని డ్రాగా ముగించడంలో పంత్ చేసిన పరుగులు కూడా కీలకంగా మారాయి. అవసరమైతే, రెండో ఇన్నింగ్స్‌లో కూడా పంత్ బ్యాటింగ్‌కి వచ్చేవాడేనని క్రికెట్ మాజీలు చెబుతున్నారు. మూడో టెస్టులో వికెట్ కీపింగ్ చేస్తుండగా పంత్ ఎడమచేతి బొటనవేలికి గాయమైంది. దీంతో ధ్రువ్ జురెల్ (%ఇష్ట్రతీబజ జీబతీవశ్రీ%) వికెట్ కీపింగ్ చేశాడు. నాలుగో టెస్టులోనూ అతడే కీపర్‌గా ఉన్నాడు. ఇప్పుడు ఇంగ్లాండ్ టూర్ నుంచి పంత్ ఔట్ కావడంతో ఐదో టెస్టులో ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ చివరి టెస్టు జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్ స్టేడియంలో ప్రారంభం కానుంది.




# ఐదో టెస్టు నుంచి బుమ్రా ఔట్

ఇంగ్లాండ్‌తో జరగబోతున్న కీలకమైన ఐదో టెస్టుకు ముందు బూమ్రా వార్త టీమ్ ఇండియాను కలవరపెడుతోంది. ఓవల్ వేదికగా జరగనున్న ఈ చివరి మ్యాచ్‌కు టీమ్ ఇండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ దూరమయ్యే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. బుమ్రా స్థానంలో ఆకాశ్ దీప్‌కు ప్లేయింగ్ ఎలెవన్ లో చోటు దక్కే ఛాన్స్‌లు ఉన్నాయని పేర్కొన్నాయి. జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ వైద్య బృందం సలహా ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే వెన్ను గాయం తిరగబెట్టకుండా ఉండడం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో యార్కర్ స్పెషలిస్ట్ ఐదో టెస్టుకు దూరం కానున్నట్లు సమాచారం. అంతకుముందు టీమ్ ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టు కూర్పుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐదో టెస్టులో జట్టు కూర్పుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నాడు. బుమ్రాతో సహా అందరూ బౌలర్లు ఫిట్‌గా ఉన్నారని పేర్కొన్నాడు. చివరి టెస్టులో బుమ్రా ఆడతాడా? లేదా అనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. ఆఖరి మ్యాచ్‌లో ఎవరు ఆడినా దేశం కోసమేనని అభిప్రాయపడ్డాడు. అంతలోనే బుమ్రా ఐదో టెస్టుకు దూరం కానున్నాడనే వార్తలు టీమ్ ఇండియా ఫ్యాన్స్ ను ఒకింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. కాగా, ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో బుమ్రా అన్ని మ్యాచ్‌లు ఆడడని బీసీసీఐ ముందుగానే ప్రకటించింది. లీడ్స్, ట్రాఫోర్డ్, మాంచెస్టర్‌లో జరిగిన టెస్టులు ఆడిన బుమ్రా, ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టుకు దూరంగా ఉన్నాడు. ఆ టెస్టులో బుమ్రా స్థానంలో దిగిన ఆకాశ్ దీప్ అదరగొట్టాడు. ఏకంగా 10 వికెట్లు తీసి కూల్చి ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించడంతో పాటు టీమ్ ఇండియా గెలుపులో కీలక పాత్ర వహించాడు. ఇప్పుడు ఆఖరి టెస్టులో బుమ్రాలో ప్లేస్‌లో ఆకాశ్ దీప్ జట్టులో చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. బుమ్రా నాలుగో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 33 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఒకే ఇన్నింగ్స్‌లో ఇన్ని ఓవర్లు అతడు బౌలింగ్ వేయడం ఇదే తొలిసారి. 33 ఓవర్లలో 103 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో 100కి పైగా పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ సిరీస్‌లో బుమ్రా బౌలింగ్ లో వేగం కూడా బాగా తగ్గింది. 140 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో వేసిన బంతుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. హెడింగ్లీలో 42.7శాతం, లార్డ్స్ లో 22.3శాతం, ఓల్డ్ ట్రాఫోర్డ్ లో కేవలం 0.5శాతం బంతులను మాత్రమే 140 కి.మీ కంటే ఎక్కువ వేగంగా వేశాడు. అయితే బౌలింగ్ వేగం తగ్గినప్పటికీ, ఈ సిరీస్‌లో మహమ్మద్ సిరాజ్‌తో పాటు టీమ్ ఇండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా బుమ్రానే కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 14 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ తో ఓవల్ వేదికగా జరగనున్న ఐదో టెస్టు టీమ్ ఇండియాకు అత్యంత కీలకంగా మారింది. ఎందుకంటే 2-1తో ఆతిథ్య జట్టు సిరీస్ లో ముందంజలో ఉంది. ఓవల్‌లో జరగబోయే టెస్టులో గెలిస్తేనే సిరీస్ సిరీస్ సమం అవుతుంది. లేదంటే ఒకవేళ డ్రా అయినా, టీమ్ ఇండియా ఓడినా సిరీస్ ఇంగ్లీష్ జట్టులో ఖాతాలో పడిపోతుంది. ఇలాంటి కీలక మ్యాచ్‌కు బుమ్రా దూరం కానున్నాడనే వార్తలు ఫ్యాన్స్‌ను కలవరపెడుతున్నాయి.

# వైభవ్ సూర్యవంశీకి బిగ్ ఛాన్స్..

## ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ఎంపిక..

ఆస్ట్రేలియా పర్యటన కోసం బుధవారం నాడు భారత అండర్-19 జట్టును ప్రకటించింది. ఇంగ్లాండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన చేసిన టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీని సెలక్టర్లు ఆస్ట్రేలియా పర్యటనకు కూడా ఎంపిక చేశారు. ఈ పర్యటన యువ ఆటగాళ్లకు తమ ప్రతిభను చాటేందుకు గొప్ప అవకాశంగా చెప్పవచ్చు. సీఎక్కే తరఫున అరంగేట్రం చేసిన యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో బీసీసీఐ 17 మంది ఆటగాళ్లను ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేసింది. 5



మంది స్టాండ్‌బై ప్లేయర్ల జాబితాను కూడా సెలక్షన్ ప్యానెల్ ప్రకటించింది. సెప్టెంబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్-19 జట్టు, ఆస్ట్రేలియా అండర్-19 టీంతో 3 వన్డేలు, 2 మల్టీ డే మ్యాచ్‌లు ఆడేలా షెడ్యూల్ చేశారు. మల్టీ డే మ్యాచ్ 4 రోజులపాటు జరుగుతుంది. సెప్టెంబర్ 21న మొదటి మ్యాచ్ జరగనుంది. ఈ పర్యటనలో చివరి మల్టీ డే మ్యాచ్ అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 10 వరకు జరుగుతుంది. %ఖూా%లో అరంగేట్రంలోనే అద్భుత ప్రదర్శన చేసిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని ఇంగ్లాండ్ పర్యటనకు సెలక్ట్ చేయగా.. చారిత్రాత్మక ప్రదర్శన చేసి అనేక రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్ 19 జట్టుకు ఆయుష్ మాత్రే సారథిగా వ్యవహరించనున్నాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 5 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 100 పరుగులు, 6 లిస్ట్ %ూా% మ్యాచ్‌లలో 132 రన్స్, 8 %ు%20లలో 265 పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో ఆడిన 7 మ్యాచ్‌లు (5 వన్డేలు, 2 టెస్టులు)లో వైభవ్ సూర్యవంశీ మొత్తం 445 పరుగులు చేశాడు. ఇందులో 143 పరుగుల చారిత్రాత్మక శతక ఇన్నింగ్స్ కూడా ఉంది. వైభవ్ కేవలం 78 బంతుల్లోనే ఆ ఘనత సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో వైభవ్ 10 సిక్సర్లు, 13 ఫోర్లు బాదడం విశేషం.

**ఆస్ట్రేలియా పర్యటనకు భారత అండర్-19 జట్టు**

ఆయుష్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, వైభవ్ సూర్యవంశీ, అభిజ్ఞాన్ కుండు (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), డి. దీపేష్, నమన్ పుష్పక్, రాహుల్ కుమార్, హెనిల్ పటేల్, కిషన్ కుమార్, కనిష్క్ చౌహాన్, %=ూ% అంబరీష్, అన్మోల్జీత్ సింగ్, ఖిలాన్ పటేల్, అమన్ చౌహాన్, ఉధవ్ మోహన్.

# కేకేఆర్ జట్టు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్?

ఇంగ్లండ్‌లో కేఎల్ రాహుల్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తోంది. ఈ సిరీస్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు సాధించిన రాహుల్‌పై ఒక సంచలన వార్త బయటికొచ్చింది. ఐపీఎల్ 2026లో కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ బదులు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడబోతున్నాడట. కేకేఆర్ జట్టు అతన్ని ఎలాగైనా ట్రేడ్ ద్వారా తమ స్క్వాడ్‌లోకి తీసుకోవాలని చూస్తోందని తెలుస్తోంది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ రాహుల్‌ను రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 13 ఇన్నింగ్స్‌లలో 539 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ కొత్త వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఇప్పుడు మంచి కెప్టెన్ అవసరం. గత సీజన్‌లో జట్టుకు అజింక్య రహానే కెప్టెన్‌గా ఉన్నాడు, కానీ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది, వారి ప్రదర్శన కూడా నిరాశపరిచింది. దీంతో కేకేఆర్ ఇప్పుడు భారీ మార్పులకు సిద్ధంగా ఉంది. అందుకే వారు కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి కెప్టెన్‌గా చేయాలని భావిస్తున్నారు. కేఎల్ రాహుల్ కోసం కేకేఆర్ ఏకంగా రూ. 25 కోట్ల వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందట. కేఎల్ రాహుల్ కేవలం ఒక మంచి బ్యాట్స్‌మెన్ మాత్రమే కాదు, అతను కెప్టెన్, వికెట్ కీపర్ పాత్రలను కూడా సమర్థవంతంగా పోషించగలడు. అందుకే కేకేఆర్ అతని కోసం ఇంత భారీ మొత్తాన్ని వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 వేలానికి ముందు కేకేఆర్ ఒక పెద్ద తప్పు చేసింది. టీమ్‌కు మూడో ఐపీఎల్ టైటిల్ అందించిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దీని పర్యవసానంగా, అయ్యర్ పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా మారాడు. అయ్యర్ వెళ్లిపోవడంతో కేకేఆర్‌కు పెద్ద నష్టం వాటిల్లింది. మొదట కెప్టెన్ మారాడు, ఆ తర్వాత టీమ్ ఆడే విధానం కూడా మారిపోయింది. గత సీజన్‌లో 14 మ్యాచ్‌లలో కేవలం 5 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగలిగింది. ఇప్పుడు ఐపీఎల్ 2026కు ముందు, కేకేఆర్ తమ హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్‌ను కూడా తొలగించింది. ఒకప్పుడు ఈ జట్టు బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసిన భరత్ అరుణ్ కూడా లక్నో సూపర్ జెయింట్స్‌కు మారారు. ప్రస్తుతం కేకేఆర్ ఎలాగైనా కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి టీమ్ బ్యాలెన్స్‌ను సెట్ చేసుకోవాలని చూస్తోంది. అయితే, ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్‌ను రిలీజ్ చేస్తుందా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న.




# ఒలింపిక్స్ 2028- క్రికెట్ పోటీల నుంచి పాకిస్థాన్, న్యూజిలాండ్ ఔట్!

2028 లాస్ ఏంజిలెస్‌లో జరగనున్న ఒలింపిక్ క్రీడల్లో పాకిస్థాన్‌కు గట్టి షాక్ తగిలే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 128 సంవత్సరాల తర్వాత విశ్వక్రీడల్లో క్రికెట్ తిరిగి వచ్చింది. ఈ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ పట్టేయాలని భారత్ సహా అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడే పలు టాప్ దేశాలు ఆశిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్, న్యూజిలాండ్‌కు భారీ షాక్ తగిలే ఛాన్స్ ఉంది. ఈ రెండు జట్లు 2028 ఒలిపింక్స్‌కు అర్హత సాధించవు అని ప్రచారం సాగుతోంది. అయితే విశ్వక్రీడల్లో పురుష, మహిళల క్రికెట్ జట్ల పోటీలు ఉండనున్నాయి. ఆరు చొప్పున జట్లు టీ20 ఫార్మాట్‌లో పోటీ పడుతాయని ఒలింపిక్స్ కమిటీ ఇప్పటికే ప్రకటన చేసింది. అయితే పోటీలో పాల్గొనే ఆ ఆరు జట్లు ఏవో మాత్రం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధికారికంగా ఇప్పటిదాకా ప్రకటించలేదు. అలాగే 2028లో ఒలింపిక్స్‌కు క్వాలిఫికేషన్ ప్రక్రియను కూడా ఇంకా నిర్ణయించలేదు. దీంతో 128 ఏళ్ల తర్వాత క్రికెట్ వచ్చేసిందని సంతోషించినా, ఏయే జట్లు అర్హత సాధిస్తాయోనని స్పష్టత లేక అభిమానులు గందరగోళానికి గురవుతున్నారు. తాజాగా సింగపూర్ వేదికగా %×జజ% వార్షిక సమావేశం జరిగింది. ఇందులో ఒలింపిక్స్‌కు అర్హత



ప్రక్రియను ఖరారు చేసినట్లు అంతర్జాతీయ మీడియా నివేదికలు వెల్లడించాయి. ఆ నివేదిక ప్రకారం న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు పురుషుల విభాగంలో పాల్గొనే అవకాశం లేనట్లు సమాచారం. ఈ పోటీల ఎంపికకు ఐసీసీ ప్రాంతీయత అర్హత విధానాన్ని అవలంభించాలని భివిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన ఆసియా, ఓషియానియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా ఇలా ఐదు ఖండాల నుండి ఒక్కొక్క జట్టునే ఒలింపిక్స్‌లో ఉంచాలని ఐసీసీ ప్రతిపాదించిందట! ఈ ప్రక్రియ ప్రకారం ప్రస్తుత %ు%20 ర్యాంకింగ్ ఆధారంగా ఆసియా నుంచి భారత్, ఓషియానియా నుంచి ఆస్ట్రేలియా, యూరప్ నుంచి గ్రేట్ బ్రిటన్, ఆఫ్రికా నుంచి సౌతాఫ్రికా జట్లు ఆయా ఖండాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. అలాగే ఈ పోటీలకు అమెరికా ఆతిథ్యం ఇస్తుండంతో ఆ జట్టు నేరుగా అర్హత సాధిస్తుంది. వెస్టిండీస్ ఆరో జట్టుగా అర్హత సాధించవచ్చు. కానీ దాని ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. ఇక వచ్చే ఏడాది %ు%20 ప్రపంచ కప్ తర్వాత మహిళా జట్లను అధికారికంగా ప్రకటిస్తారు. టీమ్స్ క్వాలిఫికేషన్‌కు ఇదే ప్రక్రియ ఫైనలైజ్ అయితే పెద్ద జట్లు న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక 2028 ఒలింపిక్స్ పోటీలకు అర్హత సాధించలేవు. ఎందుకంటే %ు%20 ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా కంటే న్యూజిలాండ్ వెనుక ఉంది. ఆసియా నుంచి భారత్ అగ్రస్థానంలో ఉండగా పాకిస్థాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్ వంటి జట్లు ఒలింపిక్స్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోతాయి. అయితే ఈ అర్హత ప్రక్రియ ప్రతిపాదనకు పాకిస్థాన్, న్యూజిలాండ్ అసంతృప్తిని వ్యక్తం చేశాయట. మరి ఒలింపిక్స్‌కు అర్హత ప్రక్రియా ఎలా ఉంటుందో? ఏయే జట్లు అర్హత సాధిస్తాయో చూడాలి!

సాక్ష్యం

CINEMA

హైదరాబాద్
శుక్రవారం 01 ఆగస్టు 2025



# మయసభ' అద్భుతాలు సృష్టించాలని కోరుకుంటున్నాను.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్




వైవిధ్యమైన కంటెంట్‌తో ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తోన్న వన్ అండ్ ఓన్లీ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ సోనీ లివ్ నుంచి రాబోతోన్న 'మయసభ : రైజ్ ఆఫ్ ది టైటాన్స్' ఇప్పటికే సెన్సేషన్‌గా మారింది. వెర్సటైల్ ఫిల్మ్ మేకర్ దేవా కట్టా, కిరణ్ జయ కుమార్ దర్శకత్వంలో హిట్ మ్యాన్ అండ్ ప్రూడోస్ ప్రొడక్షన్స్ ఎల్.ఎల్.పి బ్యానర్స్‌పై విజయ్ కృష్ణ లింగమనేని, శ్రీహర్ష ఈ సిరీస్‌ను రూపొందించారు. ఇక 'మయసభ' టీజర్‌ను వదిలినప్పటి నుంచి ఈ సిరీస్ గురించి అందరూ మాట్లాడుకుంటూ ఉన్నారు. ఇక ఈ సిరీస్‌ను ఆగస్ట్ 7 నుంచి స్ట్రీమింగ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో గురువారం నాడు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో..

సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ .. 'దేవా గారితో నాది పదేళ్ల ప్రయాణం. 'ఆటోనగర్ సూర్య' చూసిన వెంటనే దేవా గారికి ఫోన్ చేసి మాట్లాడాను. అప్పటి నుంచి మా ప్రయాణం మొదలైంది. అలా ఆ జర్నీ నుంచి 'రిపబ్లిక్' వచ్చింది. 'రిపబ్లిక్' టైంలో జరిగిన ఘటనలో నాకు ఎప్పుడూ అండగా నిలిచారు. ఇప్పుడు ఇలా మళ్లీ దేవా కట్టా గారి కోసం ఇలా ఈవెంట్‌కు రావడం ఆనందంగా ఉంది. ఓ మూడు పార్టులకు సరిపడా కథను రాశాను అని దేవా కట్టా గారు 'మయసభ' గురించి గతంలోనే ఎప్పుడో చెప్పారు. ఆది, చైతన్య నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. 30 వెడ్స్ 21 చూసి మా అమ్మ నన్ను పెళ్లి గురించి అడుగుతూ ఉండేవారు. అలా నా లైఫ్‌లో చైతన్య విలన్‌లా మారిపోయాడు. 'రిపబ్లిక్' టైంలో సాయి కుమార్ నాకు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. 'మయసభ' ఈవెంట్‌కు రావడం ఆనందంగా ఉంది. ఈ సిరీస్ అద్భుతాలు సృష్టించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

దేవా కట్టా మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన మా డియర్ బ్రదర్ తేజ్‌కు థాంక్స్. 'మయసభ' అనేది అందమైన ఊహ. ఇద్దరు ప్రాణ స్నేహితుల ప్రయాణమే ఈ కథ. పరిస్థితుల వల్ల వారిద్దరి మధ్య ఏర్పడిన దూరం ఏంటి? అనే కాన్సెప్ట్‌తో తీశాం. ఈ కాన్సెప్ట్ నాకు చిన్నప్పటి నుంచీ మెదడులో కదులుతూనే ఉండేది. అయితే శ్రీ హర్ష అనే వ్యక్తి నా వద్దకు వచ్చి ఏపీ రాజకీయాల గురించి మాట్లాడారు. అప్పుడు మొదలైందే ఈ 'మయసభ'. ముందుగా మూడు పార్టులుగా సినిమాకు సంబంధించిన కథ రాశాను. అయితే సినిమాగా తీయడం అంటే మామూలు విషయం కాదు. ఆ తరువాత ఇదే కథను ఓ సిరీస్‌లా ఓ సీజన్‌ను రాసుకున్నాను. 'మయసభ' ఇక్కడి వరకు రావడానికి చాలా టైం పట్టింది. ధనీష్‌ను కలిసిన తరువాతే 'మయసభ'కు ఈ లుక్ వచ్చింది. స్కామ్, మహారాణి వంటి ఎన్నో సెన్సేషనల్ సిరీస్‌లను సోనీ లివ్ అందించింది. సోనీ నుంచి అద్భుతమైన కథలు వచ్చాయి. వారి వద్దకు ఏదో ఒక ప్రాజెక్ట్ కోసం వెళ్లాను. అప్పుడు ధనీష్ కలిశారు. ఆయనకు 'మయసభ' పాయింట్ చెప్పాను. ఆయనకు అద్భుతంగా నచ్చేసింది. ఆయన వల్లే ఈ ప్రాజెక్ట్ జనాల్లోకి వెళ్లింది. కిరణ్ నాతో ఎన్నో ఎళ్ల నుంచి ప్రయాణిస్తున్నారు. బాహుబలి, రిపబ్లిక్ టైంలోనూ ఆయన నాకు రైటింగ్ టైంలో తోడు నిలిచారు. విజయ్ నాకు ఎప్పుడూ సపోర్ట్ ఇస్తూనే ఉంటారు. విజయ్ వల్లే 'ప్రస్థానం' వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌కి కూడా విజయ్ బ్యాక్ బోన్‌లా నిలిచారు. ఆది నటన అంటే నాకు చాలా ఇష్టం. హీరో, విలన్, ఏ పాత్ర అయినా కూడా అద్భుతంగా నటించేస్తారు. ఈ కథ అనుకున్న వెంటనే నాకు ఆది గుర్తుకు వచ్చారు. ఆదిని మ్యాచ్ చేసేందుకు చైతన్య కష్టపడ్డారు. ఈ ప్రాజెక్ట్ కోసం 264 మందిని తీసుకున్నాం. దివ్యా గారు అద్భుతంగా నటించారు. ఈ ప్రాజెక్టుని జ్ఞాన శేఖర్‌తో స్టార్ట్ చేశాం. ఆ తరువాత సురేష్ ఈ ప్రాజెక్ట్‌ని అద్భుతంగా మలిచారు. ప్రొడక్షన్ డిజైనర్ కామేష్, తిరుమలకు థాంక్స్. కేఎల్ ప్రవీణ్ ఎడిటింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మొత్తం అయ్యాక కిరీటం పెట్టినట్టుగా.. శక్తి తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేశారు. ఆగస్ట్ 7 నుంచి 'మయసభ' అందరి ముందుకు రానుంది. 'మయసభ' అందరి ఆస్తిలా మారిపోతోంది' అని అన్నారు.

సోనీ లివ్ బిజినెస్ హెడ్ ధనీష్ కాంజీ మాట్లాడుతూ .. 'మా 'మయసభ' ఈవెంట్‌కు వచ్చిన సాయి దుర్గ తేజ్ గారికి థాంక్స్. కరోనా కంటే కాస్త ముందుగా మా ఓటీటీ సంస్థను ప్రారంభించాం. మన ఇండియన్ కథల్ని ప్రపంచ వ్యాప్తంగా చూపించాలని అనుకున్నాం. అందులో భాగంగా హిందీ, మలయాళంలో గొప్ప గొప్ప కథల్ని తెరకెక్కించాం. ఇక బృందాతో కలిసి మేం మొదటగా సిరీస్ చేశాం. ఇప్పుడు తెలుగులో 'మయసభ' అనే అద్భుతమైన సిరీస్‌ను నిర్మించాం. శక్తి మ్యూజిక్ ఈ సిరీస్‌కు ప్రత్యేక ఆకర్షణ. 2022లో ఈ కథను దేవా కట్టా గారు మాకు వినిపించారు. సోనీ లివ్‌లో ఇదొక గొప్ప సిరీస్‌గా నిలిచిపోతుందని నమ్ముతున్నాం. ఈ సిరీస్ ఆగస్ట్ 7న సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుంది. అందరూ చూడండి' అని అన్నారు.

సోనీ లివ్ కంటెంట్ హెడ్ షోగత్ ముఖర్జీ మాట్లాడుతూ .. 'దేవా కట్టా గారు 'మయసభ'ను అద్భుతంగా తెరకెక్కించారు. కథను ఎంత అందంగా నెరేట్ చేశారో.. అంతే అద్భుతంగా తీశారు. ఎంతో గొప్ప నటీనటులు అందరూ ఆ ప్రాజెక్ట్‌లో నటించారు. ఈ ప్రాజెక్ట్ కోసం దేవా కట్టా గారు మూడు, నాలుగేళ్ల సమయం తీసుకున్నారు. దేవా గారు ఈ సిరీస్ కోసం వందకు 150 శాతం కష్టపడ్డారు. ఈ సిరీస్‌ను సోనీ లివ్‌కు చేసి పెట్టిన దేవా కట్టా గారికి థాంక్స్' అని అన్నారు.

ఆది పినిశెట్టి మాట్లాడుతూ .. 'మా ఈవెంట్‌కు వచ్చి సపోర్ట్ చేసిన సాయి దుర్గ తేజ్ గారికి థాంక్స్. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ ఉన్న ప్రాజెక్ట్ చేయాలని నాకు ఎప్పటి నుంచో ఉండేది. దేవా కట్టా గారు 'మయసభ'ను అద్భుతంగా రాశారు. అంతే అద్భుతంగా తెరకెక్కించారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ ప్రాజెక్ట్ కోసం దేవా కట్టా గారు పని చేస్తున్నారు. ఇంత మంచి ప్రాజెక్ట్‌ని సపోర్ట్ చేస్తున్న సోనీ లివ్ టీంకు థాంక్స్. దేవా గారు కన్న కలను 'మయసభ' టీం నిజం చేసింది. శక్తి ఇచ్చిన మ్యూజిక్ గురించి అందరూ మాట్లాడుతున్నారు. ఈ సిరీస్‌లో అందరూ అద్భుతంగా నటించారు. సాయి కుమార్ గారు, నాజర్ గారు, దివ్యా దత్త గారు ఇలా ప్రతీ ఒక్కరూ అందరూ గొప్పగా నటించారు. చైతన్య రావ్ అద్భుతమైన నటుడు. 'మయసభ' ఆగస్ట్ 7 నుంచి సోనీ లివ్‌లోకి రాబోతోంది. 'ప్రస్థానం', 'రిపబ్లిక్'లా 'మయసభ' నిలిచిపోతుంది. రెండో సీజన్ కోసం నేను ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను' అని అన్నారు.

చైతన్య రావ్ మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన తేజ్‌కు థాంక్స్. దేవా కట్టా గారు చేసిన 'వెన్నెల' నాకు చాలా ఇష్టం. ఇంత మంచి పాత్రను ఇచ్చిన ఆయనకు థాంక్స్. ఈ ప్రయాణంలో నాకు కిరణ్ అన్న ఎంతో సహకరించారు. శక్తి గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. నిర్మాత హర్ష గారు చాలా మంచి వ్యక్తి. దివ్యా మేడం, నాజర్ సర్, సాయి కుమార్ వంటి యాక్టర్లతో పని చేయడం అదృష్టం. ఆదితో నటించడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఆది నాకు ఎప్పుడూ సపోర్ట్ ఇస్తూనే ఉంటారు. నా ప్రయాణంలోని ప్రతీ మైల్ స్టోన్‌లో నాకు ప్రోత్సాహం ఇస్తూనే ఉన్నారు. నేను ఈ ఇండస్ట్రీలో ఉన్నంత వరకు 'మయసభ' ఎప్పటికీ ప్రత్యేకంగానే నిలుస్తుంది' అని అన్నారు.

నిర్మాత శ్రీ హర్ష మాట్లాడుతూ .. ''మయసభ' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఎనిమిదేళ్ల క్రితం కలలు కన్న ప్రాజెక్ట్‌కి ఇప్పుడు రూపం వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌ను దేవా గారు అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సిరీస్ అందరినీ మెప్పిస్తుంది' అని అన్నారు.

నిర్మాత విజయ్ కృష్ణ లింగమనేని మాట్లాడుతూ .. ''మయసభ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన తేజ్ గారికి థాంక్స్. దేవా గారు ఈ ప్రాజెక్ట్‌ని అద్భుతంగా తెరకెక్కించారు. ఆది, చైతన్య రావు, సాయి కుమార్ ఇలా అందరూ అద్భుతంగా నటించారు. శక్తి కాంత్ మ్యూజిక్ అద్భుతంగా వచ్చింది. ఈ సిరీస్ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.

చరితా వర్మ మాట్లాడుతూ .. 'నన్ను నమ్మి నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన దేవా కట్టా గారికి థాంక్స్. ఆది, చైతన్య గార్లతో పని చేయడం ఆనందంగా ఉంది. మా కోసం ఈవెంట్‌కు వచ్చిన తేజ్ గారికి థాంక్స్. 'మయసభ' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.

నటి దివ్యా దత్తా మాట్లాడుతూ .. 'నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దేవా కట్టా గారికి థాంక్స్. ఇలాంటి పాత్రలు పోషించే అవకాశం అరుదుగా వస్తుంటుంది. తెలుగులో ఇది నాకు ఫస్ట్ ప్రాజెక్ట్. ఇంత మంచి ప్రాజెక్ట్‌తో తెలుగులోకి వస్తుండటం ఆనందంగా ఉంది. 'మయసభ' సెట్‌లో సరదాగా అందరం కలిసి నటించాం. ఈ టీంతో పని చేయడం ఆనందంగా ఉంది. ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌కి ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.

శ్రీకాంత్ అయ్యంగార్ మాట్లాడుతూ .. 'దేవా కట్టా గారితో రిపబ్లిక్ మూవీని చేశాను. ప్రతీ షాట్‌ను ఆయన చెక్కుతూనే ఉంటారు. దేవా గారు చాలా గొప్ప దర్శకుడు. ఆది, చైతన్య, సాయి కుమార్ ఇలా అందరూ అద్భుతంగా నటించేశారు. 'మయసభ' అద్భుతంగా ఉండబోతోంది' అని అన్నారు.

రవీంద్ర విజయ్ మాట్లాడుతూ .. 'సోనీ లివ్‌తో కలిసి నేను చేస్తున్న నాలుగో సిరీస్ ఇది. దేవా గారితో పని చేయడం గొప్ప విషయం. ప్రతీ నటుడికి స్కోప్ ఇస్తుంటారు. స్క్రీన్ మీద మా అందరితో మ్యాజిక్ చేయించారు. 'మయసభ' గొప్పగా ఉండబోతోంది' అని అన్నారు.

కెమెరామెన్ సురేష్ మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన తేజ్ అన్నకు థాంక్స్. నాకు ఈ ప్రాజెక్టులో అవకాశం ఇచ్చిన కిరణ్, దేవా సర్‌లకు థాంక్స్. ఈ సిరీస్ అద్భుతంగా ఉంటుంది' అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ శక్తి కాంత్ కార్తీక్ మాట్లాడుతూ .. ''మయసభ' ఈవెంట్‌కు వచ్చిన తేజ్ గారికి థాంక్స్. నాకు ఈ సిరీస్‌లో అవకాశం ఇచ్చిన దేవా గారికి థాంక్స్. బృందా తరువాత సోనీ లివ్‌లో ఇది నాకు రెండో ప్రాజెక్ట్. 'మయసభ' అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.

కో డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ .. 'నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దేవా గారికి, సోనీ లివ్ గారికి థాంక్స్. మా ఈవెంట్‌కు వచ్చిన తేజ్ గారికి థాంక్స్. ఆగస్ట్ 7న బ్లాస్ అయ్యేలా 'మయసభ' రాబోతోంది' అని అన్నారు.



## హైదరాబాద్‌కు మరో కొత్త సినిమా ప్రపంచం యూకే సినీప్లెక్స్ నాచారంలో ప్రారంభం

### ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, సునీల్ నారంగ్ చేతుల మీదుగా యూకే సినీ ప్లెక్స్ ప్రారంభం

హైదరాబాద్‌లో ఉన్న అత్యంత విలాసవంతమైన అనుభవానికి.. వినోదానికి మరో చిరునామా చేరింది... అదే యూకే సినీ ప్లెక్స్. హైదరాబాద్‌లోని నాచారంలో అత్యంత ప్రతిషాత్మకంగా నిర్మించిన ఈ యూకే సినీ ప్లెక్స్‌ను బుధవారం ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్, శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. ఈసందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ యూకే సినీప్లెక్స్ మల్టీప్లెక్స్ థియేటర్ ఎంతో ఉన్నతంగా ఉంది. సౌండ్ సిస్టమ్, స్క్రీన్, సీట్లు ఎంతో బాగున్నాయి. ఉప్పల్, హబ్సిగూడ, నాచారంలో ఉండేవారికి ఈ మల్టీప్లెక్స్ వినోదాన్ని పంచడంలో సరికొత్త ఎక్స్ పీరియన్స్ ఇస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు. అన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో శ్రీమతి పృతికా ఉదయ్ , శ్రీ రుషిల్ ఉదయ్‌లతో పాటు రాజకీయ ప్రముఖులు కూడా ఈ వేడుకలో పాల్గొంటున్నారు:

అత్యంత విలాసవంతమైన అనుభవం. వినోదానికి నూతన శిఖరం.

హైదరాబాద్ సిద్ధంగా ఉండండి! నగరంలో వినోదానికి సంబంధించిన దృశ్యం మరో మెట్టు పైకి వెళుతోంది — నాచారంలో హృదయంలో నూతనంగా ప్రారంభమవుతున్న UK సినీప్లెక్స్, ఒక విలాసవంతమైన 4–స్క్రీన్ మల్టిప్లెక్స్. ఇది కేవలం సినిమా థియేటర్ మాత్రమే కాదు — ఇది ఓ అనుభూతి. అత్యాధునిక సాంకేతికతతో పాటు, అత్యుత్తమ సౌకర్యాలు కలిగిన ఈ సినీప్లెక్స్ సినిమా ప్రేమికులకు, కుటుంబాలకు ప్రీమియం అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది.

ఇక్కడ అందరూ ఆస్వాదించగల సౌకర్యాలు ఉన్నాయి – మృదువైన సీటింగ్, ప్రీమియం రీక్లైనర్లు, సౌకర్యవంతమైన సోఫాలు, Atmos సౌండ్, లేజర్ ప్రొజెక్షన్ మరియు సిల్వర్ స్క్రీన్లు – ప్రతి అంశం ప్రేక్షకులను ఒక సినిమాటిక్ ప్రపంచంలోకి తీసుకెళ్లేలా రూపొందించబడింది. దీనితో పాటు, లైవ్ కౌంటర్లు, పిజ్జాలు, శాండ్విచ్‌లు, డెజర్ట్‌లు వంటి రుచికరమైన ఫుడ్ & బివరేజెస్ కూడా అందుబాటులో ఉన్నాయి – అన్నీ ఒకే గదిలో!

## సందీప్‌కిషన్ క్లాప్‌తోప్రారంభమైన 'హ్రీం'..

పవన్ తాత, చమిందా వర్మ జంటగా నటిస్తోన్న నూతన చిత్రం 'హ్రీం'. రాజేశ్ రావూరి ఈ చిత్రంతో దర్శకునిగా మారనున్నారు. శివమ్ మీడియా పతాకంపై శ్రీమతి సుజాత సమర్పిస్తున్న ఈ చిత్రానికి శివమల్లాల నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి ప్రముఖ హీరో సందీప్‌కిషన్ క్లాప్‌నివ్వగా నటులు అలీ, బెనర్జీ, తెలుగు రాష్ట్రాల్లో టాప్ ఆడిటర్‌గా ఉన్న విజయేంద్రరెడ్డి, సినిజోష్ అధినేత రాంబాబు పర్వతనేని దర్శకుడు రాజేశ్‌కి స్క్రిప్టని అందించారు. నటులు రాజీవ్ కనకాల కెమెరా స్విఛాన్ చేశారు. చిత్ర ప్రారంభోత్సవం తర్వాత సందీప్ కిషన్ మాట్లాడుతూ–'' నా తొలి చిత్రం నుండి ఈ చిత్ర నిర్మాతతో పరిచయం ఉంది. నాకున్న అతికొద్ది మంది మీడియా ఫ్రెండ్స్‌లో శివ మల్లాల ఎంతో ముఖ్యుడు. ఆయన తీస్తున్న ఈ చిత్రం మంచి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా'' అన్నారు. నటుడు అలీ మాట్లాడుతూ – 'హ్రీం' చిత్ర నిర్మాతలు శివమల్లాల , సుజాతలు నాకు కుటుంబ సభ్యులు. వారు నిర్మించ తలపెట్టిన ఈ చిత్రం మంచి విజయం సాధించాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నా' అన్నారు. నటుడు బెనర్జీ మాట్లాడుతూ–'' ఈ సినిమాలో నేను చాలా మంచి పాత్రలో నటిస్తున్నా. తమ్ముడు శివ నాకు ఎంతో ఆప్తుడు. హీరో, హీరోయిన్ పవన్, చమిందా, దర్శకుడు రాజేశ్‌కి ఆల్ ది బెస్ట్'' అన్నారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ– ఈ చిత్రంలో చాలా కీలకమైన పాత్ర పోసిస్తున్నాను. 'హ్రీం' చిత్ర హీరోయిన్ చమిందా వర్మ నటే కాదు. దుబాయ్ నుండి తెలుగులో నటించటానికి వచ్చిన తెలుగమ్మాయి. ఆమె డాక్టర్ కూడా. ఈ చిత్రంలో నటిస్తున్న పవన్ తాతా, దర్శకుడు రాజేశ్ నాకు ముందునుండి పరిచయం ఉంది. వారిద్దరికి ఎంతో టాలెంట్ ఉంది. ఇప్పుడు నాకు 50 ఏళ్లు. నాకు 25 ఏళ్లున్నప్పటినుండి 'హ్రీం' చిత్ర నిర్మాత శివ మల్లాల నాకు తెలుసు. ఈ సినిమా పెద్ద స్థాయిలో విజయం సాధించాలని కోరుకుంటున్నా'' అన్నారు. సినిమా ప్రారంభోత్సవంలో దర్శక–రచయిత జనార్ధనమహర్షి, నిర్మాత కె.బాబురెడ్డి, తమిళ నిర్మాత జి.సతీష్ కుమార్, 'ట్రెండింగ్‌లవ్' దర్శకుడు హరీష్ నాగరాజ్, 'బహిష్కరణ' చిత్ర దర్శకుడు ముకేష్ ప్రజాపతి , ప్రముఖ ఇన్ఫ్లుయెన్సర్ బెజవాడ బేబక్క, వనిత , శ్రీవాణి త్రిపురనేని తదితరులు పాల్గొన్నారు.





## రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా బాణామతి బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న చిత్రం చేతబడి

### శ్రీ శారద రమణా క్రియేషన్స్ బ్యానర్ పై నంద కిషోర్ నిర్మాణంలో నూతన దర్శకుడు సూర్యాస్ రూపొందిస్తున్న చిత్రం చేతబడి రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

ఈ కథను గురించి తెలియజేస్తూ దర్శకుడు సూర్యాస్ మాట్లాడుతూ.."చేతబడి అనేది 16 వ శతాబ్దంలో మన ఇండియాలో పుట్టిన ఒక కల. రెండు దేశాలు కొట్టుకోవాలన్న రెండు దేశాలు కలవాలన్న.. ఒక బలం బలగంతో ఉండాలి. కానీ ఒక ఈవిల్ ఎనర్జీతో మనిషిని కలవకుండా అతన్ని చంపే విద్యే చేతబడి. అది ఎంత భయంకరంగా ఉంటుందో ఇప్పటికే చాలా సినిమాల్లో చూపించారు. ఇందులో చాలా విభిన్నంగా చూపిస్తున్నాం. మన బాడీలో ప్రతిదానికి ఒక ప్రాణం ఉంటుంది. జుట్టుకు కూడా ఒక ప్రాణం ఉంటుంది. ఆ వెంట్రుకల ఆధారంగానే ఈ సినిమా ఆధారపడి ఉంటుంది. 1953 గిరిడ అనే గ్రామంలో రియల్ గా జరిగిన యదార్థ సంఘటనను ఆధారంగా చేసుకుని ఈ కథను సిద్ధం చేశారు. సీలేరు అనే గ్రామంలో 200 సంవత్సరాల క్రితం వెదురు బొంగులు చాలా థిక్ గా ఉంటాయి. వర్షం పడినా అవి నెలలోకి దిగవు. అలాంటి మట్టిలో బతికున్న నల్లకోడిని పెట్టి అమావాస్య రోజు బాణామతి చేస్తే ఎలా ఉంటుంది అనేది ఇందులో చూపించబోతున్నాం" అని చెప్పారు.

నిర్మాత నందకిషోర్ మాట్లాడుతూ.."ఒకప్పుడు బాణామతి భయం వల్ల రాజకీయ, సామాజిక, మానసిక సమస్యలు తలెత్తాయి. ప్రజల అమాయకత్వాన్ని కొందరు ఆసరాగా చేసుకున్న వారి గురించి ఈ చేతబడి చిత్రంలో రియలిస్టిక్ గా చూపించబోతున్నాం" అని అన్నారు.



## YRF నిర్మాణంలో అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన 'వార్ 2' నుంచి హృతిక్ రోషన్, కియారా అద్వానీ రొమాంటిక్ సింగిల్ 'ఊపిరి ఊయలలాగా' విడుదల

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన 'వార్ 2' నుంచి మొదటి ట్రాక్ విడుదల అయింది. సూపర్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, కియారా అద్వానీలపై తీసిన ఈ రొమాంటిక్ పాట 'ఊపిరి ఊయలలాగా' ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. "బ్రహ్మాస్త్ర"లోని బ్లాక్‌బస్టర్ పాట 'కేసరియా' పాటని కంపోజ్ చేసిన టీం ఈ రొమాంటిక్ సాంగ్ రూపొందించారు. హిందీలో ఈ పాటకు ప్రీతమ్ బాణీ, అమితాబ్ భట్టాచార్య లిరిక్స్, అరిజీత్ సింగ్ గాత్రాన్ని అందించారు. ఇక తెలుగులో ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యం అందించారు. తెలుగులో ఈ పాటను శాశ్వత్ సింగ్, నిఖితా గాంధీ ఆలపించారు. హృతిక్, కియారా మధ్య బ్యూటీఫుల్ కెమిస్ట్రీ, పాటను తెరకెక్కించిన విధానం, లోకేషన్స్ అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. కియారా పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన ఈ పాట అందరినీ ఆకట్టుకునేలా ఉంది.ఆదిత్య చోప్రా నిర్మించిన "వార్ 2" ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల కానుంది.

## వార్-2 నుంచి ఊపిరి ఊయలగా సాంగ్ విడుదల



బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ–ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ - కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷–టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756